


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ప్రకాశం
బాపట్ల

శనివారం | 5 జులై 2025 | పేజీలు 8




## వైకాపా అధికారంలోకి
# ఎలా వస్తుందో చూస్తాం

మార్కాపురం, మేజర్‌న్యూస్: వైసిపి అధికారంలోకి ఎలా వస్తుందో చూస్తామని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కల్యాణ్ ఛాలెంజ్ విసిరారు. శుక్రవారం మార్కాపురంలో పర్యటించారు. నరసింహపురంలో 12 ఎకరాల్లో రూ.1,290 కోట్లతో చేపట్టబోయే అతిపెద్ద తాగునీటి పథకానికి ఆయన శంకుస్థాపన చేశారు. దీని నిర్మాణం పూర్తయితే 31 మండలాల్లోని 1,387 గ్రామాలకు నీటి కష్టాలు తొలగనున్నాయి. ఈ కార్యక్రమానికి పవన్ కల్యాణ్‌తో పాటు మంత్రులు డోలా బాల వీరాంజనేయ స్వామి, ఆనం రామనారాయణరెడ్డి, ఉమ్మడి ప్రకాశం జిల్లా శాసన సభ్యులు, ప్రజాప్రతినిధుల హాజరయ్యారు. జరిగిన సభలో పవన్ కల్యాణ్ మాట్లాడుతూ ప్రకాశం జిల్లాలో తాగునీటి సమస్య పరిష్కరించడమే ప్రధాన లక్ష్యమని తెలిపారు. వెలుగొండ ప్రాజెక్టుకు రూ.4 వేల కోట్లు కావాలి. భూ పరిహారానికి కొంత మొత్తం కావాలని పేర్కొన్నారు. ఈ తరుణంలో గత వైసీపీ ప్రభుత్వంపై సంచలన వ్యాఖ్యలు చేశారు. దేవాదాయ భూములను గత ప్రభుత్వం ఇష్టారీతిన దోపిడీ చేసిందని పవన్ కల్యాణ్ విమర్శించారు. దేవుడి భూములు దోచుకున్న వాళ్లెవరూ మిగలరు. అన్యాక్రాంతమైన భూములపై విచారణ జరిపిస్తాం అని హామీ ఇచ్చారు. పశ్చిమ ప్రకాశంలో సమస్యలన్నీ పరిష్కరిస్తా, కానీ కొంత సమయం కావాలి. డబ్బుతో ఎన్నికల్లో గెలిచిన వాళ్లు, ప్రజా సమస్యలపై దృష్టిపెట్టడం లేదని వ్యాఖ్యానించారు. చంద్రబాబు లేకపోతే ఆర్థిక పరిస్థితిని చక్కదిద్దేవాళ్లు ఉండరు. కూటమిలో చంద్రబాబు, నాకు మధ్య స్పష్టత ఉంది. ఎవరిపాత్ర ఏంటనేది మాకు స్పష్టంగా తెలుసని పవన్ కల్యాణ్ తేల్చి చెప్పారు.

### కూటమిలో అందరూ సమానమే

కూటమిలో కొన్ని విభేదాలు ఉంటే ఉండొచ్చు. నాయకులు తిట్టుకుంటూ ఉండకూడదు. మాపై ఎంతో నమ్మకంతో బాధ్యత పెట్టారు. కూటమిలో ఒకరు ఎక్కువ, ఒకరు తక్కువ కాదు. అన్ని వేళ్లు ఒకలా ఉండవు కానీ అన్ని వేళ్లూ కలిస్తేనే పిడికిలి అని తెలిపారు. ఒకరిని ఒకరు గౌరవించుకోవాలి. మేము ఏ పార్టీని తగ్గించి మాట్లాడలేదు. కొందరు

మిగతా 3లో



- బెదిరిస్తే బెదరం.. బలంగా నిలబడతాం
- వైసిపికి 151 సీట్లు వచ్చినప్పుడే జనసేన బెదరలేదు
- సీఎం చంద్రబాబు సారథ్యంలో ఏడాది సుపరిపాలన
- ప్రజల సంక్షేమం, అభివృద్ధికి కూటమి పెద్దపీట
- కూటమిలో అందరూ సమానమే.. సమన్వయంతో ముందుకు సాగాలని పిలుపు
- మార్కాపురం బహిరంగ సభలో ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కల్యాణ్
- రూ.1290 కోట్ల వ్యయంతో తాగునీటి పథకానికి శంకుస్థాపన




# 11 సీట్లొచ్చినా మార్పు రాదా జగన్‌రెడ్డి

### ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంచిన మంత్రి డాక్టర్ స్వామి

పొన్నలూరు, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో గత అయిదేళ్లలో జరగని అభివృద్ధి, సంక్షేమం కూటమి ఏడాది పాలనలోనే చేశామని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. శుక్రవారం పొన్నలూరు మండలం పైడిరెడ్డిపాలెంలో సుపరిపాలనలో తొలి అడుగులో మంత్రి స్వామి పాల్గొన్నారు. ఈ సందర్భంగా గడపగడపకు తిరుగుతూ ఏడాదిలో కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజలకు వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. అనంతరం మంత్రి

మిగతా 3లో

# చంద్రబాబుతోనే సుపరిపాలన, రాష్ట్రాభివృద్ధి

- ప్రతి ఇంటికి వెళ్లిన మంత్రి పథకాలపై ఆరా
- రూ. 40 లక్షల సీసీ రోడ్లకు ప్రారంభోత్సవం
- రూ. 43 లక్షలతో జల్ జీవన్ పథకం శంకుస్థాపన
- ఏడుగురు దివ్యాంగులకు స్కూటీలు పంపిణీ
- కామేపల్లిలో మంత్రి గొట్టిపాటి రవికుమార్‌కు నీరాజనాలు



సంతమాగులూరు, మేజర్‌న్యూస్: 'సుపరిపాలనలో తొలి అడుగు-ఇంటింటికి తెలుగుదేశం పార్టీ కార్యక్రమాన్ని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ మండలంలోని కామేపల్లి గ్రామంలో ప్రారంభించారు. ముందుగా గుంటూరు కర్నూలు రహదారి నుంచి కామేపల్లి వరకు నూతనంగా 40 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డును ఆయన ప్రారంభించారు అనంతరం 43 లక్షలతో నిర్మించనున్న జల జీవన్ మిషన్ పథకానికి ఆయన శంకుస్థాపన చేశారు. కామేపల్లి గ్రామస్తులు

మిగతా 3లో



మార్కాపురం సౌజన్య ఫంక్షన్ హాలులో ప్రకాశం జిల్లా సమన్వయ కమిటీ సమావేశం శుక్రవారం జరిగింది. జిల్లా ఇన్చార్జ్ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, జిల్లా మంత్రి డాక్టర్ స్వామి, ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డి, ఎమ్మెల్యేలు కందుల నారాయణరెడ్డి, దామచర్ల జనార్దన్ రావు, బిఎన్ విజయ్‌కుమార్, డాక్టర్ ఉగ్ర, అశోక్‌రెడ్డి, ఎర్రగొండపాలెం ఇన్‌ఛార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు, రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ చైర్మన్ నూకసాని బాలాజీ పాల్గొన్నారు.



## ఏడాది పాలన వివరిస్తూ.. ప్రజల సమస్యలను తెలుసుకుంటూ..

43వ డివిజన్‌లో జరిగిన 'సుపరిపాలనలో తొలి అడుగు'లో ఎమ్మెల్యే దామచర్ల

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

# ప్రయాణీకుల నాణ్యమైన సేవ, సౌకర్యాలు ఆర్టీసీ ధ్యేయం: ఈడి



అద్దంకి మేజర్‌న్యూస్. ప్రయాణీకులకు నాణ్యమైన సేవలు, మెరుగైన సౌకర్యాలు అందించడమే ఆర్టీసీ ధ్యేయం అని ఈడీ (కార్యనిర్వాహక సంచాలకులు) నాగేంద్రప్రసాద్ అన్నారు. అద్దంకి ఆర్టీసీ డిపో గ్యారేజి, బస్ స్టేషన్ పరిసరాలను ఆయన శుక్రవారం పరిశీలించారు. మరో నాలుగు రోజుల్లో రాష్ట్ర మంత్రులు గొట్టిపాటి రవికుమార్, మండపల్లి రాంప్రసాదరెడ్డిల పర్యటన ఖరారు అయిన నేపథ్యలో ఈడీ పర్యటనకు ప్రాధాన్యత సంతరించుకుంది. బస్సు డిపోకు వచ్చిన ఆయనకు జిల్లా ప్రజారవాణాధికారి జి సామ్రాజ్యం, డిపో మేనేజరు బెల్లం రామ్మోహనరావులు స్వాగతం పలికారు. అనంతరం డిపో గ్యారేజి వద్ద విలేకరులతో మాట్లాడారు. పది రోజు క్రితం అద్దంకి డిపోను పరిశీలించానన్నారు. బస్టాండ్ పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా, ప్రయాణికులు కూర్చునేందుకు కుర్చీలు, ఫ్యాన్ లు బిగించాలని సూచించినట్లు చెప్పారు. ఆమేరకు పురపాలక సంఘం సహకారంతో ఫ్యాన్ లు, లైట్లు బిగించినట్లు చెప్పారు. రాష్ట్రంలో కొత్త బస్సులు వస్తున్నాయని. ఇందులో భాగంగా అద్దంకి డిపోకు 15 కొత్తబస్సులు కేటాయించినట్లు చెప్పారు. భవిష్యత్తులో మరిన్ని బస్సులు రానున్నాయని, తద్వారా సర్వీసులు పెరగనున్నట్లు వెల్లడించారు. బస్సులు బాగుండాలి, బస్టేషన్ పరిశుభ్రంగా ఉండాలనే నినాదాన్ని రాష్ట్రంలోని అన్ని డిపోల్లో అమలు చేస్తున్నామన్నారు. సామాజిక బాధ్యతలో భాగంగా కందుకూరు, మంగళగిరి ఆర్టీసీ బస్ స్టేషన్ లలో ప్రయాణీకుల సదుపాయాలు మెరుగు పరిచినట్లు చెప్పారు. ఉద్యోగ విరమణ పొందిన సిబ్బంది స్థానంలో నూతన సిబ్బందిని నియమించుకుంటున్నట్లు తెలిపారు. సమావేశంలో డిప్యూటీ సీటీఎం (ఆపరేషన్ అండ్ కమర్షియల్) రవికాంత్, బాపట్ల డిపోమేనేజర్లు శ్రీమన్నారాయణ తదితరులు పాల్గొన్నారు.




## 'పింగళి వెంకయ్య' మనవరాలికి చిరు సత్కారం

వేటపాలెం, మేజర్‌న్యూస్ జాతీయ జెండా ఆవిష్కార రూపశిల్పి అయిన శ్రీ పింగళి వెంకయ్య గారి వర్ధంతి సందర్భంగా ఆయన మనుమరాలు భవాని కి వేటపాలెం రోటరీ క్లబ్ అధ్యక్షులు ఏవి సురేష్, సెక్రటరీ అక్కల చంద్రశేఖర్ రెడ్డి, ఫాస్ట్ ప్రెసిడెంట్ మోహన్ రావు ఆమెను గౌరవిస్తూ శుక్రవారం 11:30 కు చిరు సత్కారం చేశారు.



## మాజీ గవర్నర్ రోశయ్య విగ్రహానికి నివాళి

చీరాల, మేజర్‌న్యూస్:మాజీ గవర్నర్, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి కొనిజేటి రోశయ్య 92వ జయంతి సందర్భంగా చీరాల MGC మార్కెట్ ఆవరణలో ఉన్న రోశయ్య విగ్రహానికి చీరాల ఆర్యవైశ్య సంఘం నాయకులు నివాళి అర్పించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ దివంగత నేత కొణిజేటి రోశయ్య చీరాలకు మంచి అనుబంధం ఉందన్నారు. సీఎం గా పనిచేసిన కాలంలో చీరాలను అన్ని విధాలుగా అభివృద్ధి చేసిన గొప్ప నేత రోశయ్య గుర్తు చేశారు. ముక్యంగా చీరాలలో వస్త్ర వ్యాపారులకు, ఆర్యవైశ్య సోదరులకు కొణిజేటి రోశయ్య మార్గదర్శకుడిగా నిలిచారని చెప్పారు. కార్యక్రమంలో మంచికంటి వెంకటేశ్వరరావు, గుంటూరు మాధవరావు, వేమల చంద్రశేఖర్, గుర్రం రాఘవరావు, తడవర్తి చంద్ర తదితరులు శుక్రవారం పాల్గొన్నారు.



## వంగవీటి మోహనరంగాకు నివాళులర్పించిన బలిజ సంఘం నాయకులు

గిద్దలూరు మేజర్ న్యూస్ ద్దలూరులో స్వర్గీయ వంగవీటి మోహన రంగా 78వ జయంతి కార్యక్రమాన్ని బలిజ సంఘం నాయకులు ఘనంగా నిర్వహించారు. వంగవీటి మోహనరంగా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వంగవీటి మోహనరంగా పేద ప్రజలకు చేసిన సేవా కార్యక్రమాలను బలిజ సంఘం నాయకులు గుర్తు చేసుకుంటూ కొనియాడారు. ఆయన అడుగుజాడలు మనందరికీ ఆదర్శమని వంగవీటి మోహనరంగా పేరు చిరస్థాయిగా నిలిచిపోతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బలిజ సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా వారాహి అమ్మవారి వారోత్సవాలు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన సి.ఎస్.పురంలోని శ్రీకామాక్షి సమేత చంద్రమౌళీశ్వరస్వామి దేవస్థానం ఆవరణలో ఆషాడమాసం సంధర్భంగా దేవస్థానం అర్చకులు శ్రీకృష్ణశర్మ అధ్వర్యంలో వారాహి అమ్మవారి వారోత్సవాలు వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారాహి అమ్మవారిని ప్రతిరోజూ వివిధ రకాల అలంకరణలు చేసి అర్చకులు, అమ్మవారి దీక్షాపరులు శ్రీకృష్ణశర్మ హెూమపూజలు, కుంకుమార్చన, వివిధ పూజలు నిర్వహించి నైవేద్యం సమర్పించి కర్పూరహారతులు ఇచ్చి వైభవంగా నిర్వహించారు. వారాహి అమ్మవారి వారోత్సవాలలో అమ్మవారి విగ్రహం పాలుతాగడం అదేవిధంగా హెూమపూజలలో వివిధరకాల దేవలంకరణలు కనిపించడం విశేషం. వారాహి అమ్మవారి వారోత్సవాలు శుక్రవారం వివిధ రకాల పూజలు నిర్వహించి అర్చకులు శ్రీకృష్ణశర్మ ముగించారు.

## అందరి మన్ననలు చూరగొన్న ఏడిప ధనరాజ్ : ఎంపిడివో





అద్దంకి, మేజర్‌న్యూస్: అన్ని వర్గాల వారి అభిమానాన్ని చూరగొన్న అధికారి ధన్ రాజ్ అని ఎంపీడీవో బి సింగయ్య అన్నారు. అద్దంకి నుంచి బదిలీపై బాపట్లకు వెళ్లిన ధన్ రాజ్ వీడ్కోలు సభ అద్దంకి షిర్డిసాయి ఫంక్షన్ హాల్ నందు శుక్రవారం జరిగింది. సభకు అద్దంకి ఏఓ కె. వెంకటకృష్ణ అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎంపీడీవో సింగయ్య మాట్లాడుతూ వివాదాలకు దూరంగా ఉన్న వ్యక్తుల్లో ధనరాజ్ ఒకరన్నారు. నూతన ఏడీఏ బి. ఎఫ్రాయిం మాట్లాడుతూ రాబోయే రోజుల్లో ఎరువుల సరఫరాలో ఇబ్బంది ఉండొచ్చని, వ్యాపారులు రైతులకు మాత్రమే వాటిని అమ్మాలని సూచించారు. ప్రతి కొనుగోలుకు తగు రశీదు ఇవ్వాలన్నారు. అనంతరం ఇద్దరు అధికారుల్ని వ్యవసాయశాఖాధికారులు, సిబ్బంది, వ్యాపారులు సత్కరించి జ్ఞాపికలు అందించారు. కార్యక్రమలలో పంచాయతీరాజ్ డీఈ ఎం.రమేష్, ఏఓలు రామ్మోహనరెడ్డి, కోటపాటి రమేష్ బాబు, సుబ్బారెడ్డి, శ్రీనివాసరావు, ఉద్యాన శాఖ అధికారిని దీప్తి, వ్యాపారులు, తదితరులు పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్ళిన ఉపాధ్యాయులకు సత్కారం





నగరం, మేజర్‌న్యూస్: పాఠశాల విద్యార్థుల్లో దాగివున్న మేథస్సును బయటికి తీసేందుకు పోటీ పరీక్షలు నిర్వహించి, వారిని ప్రోత్సహించేందుకు బహుమతులందించటం, పాఠశాల అభివృద్ధికి ఎంతో కృషి చేశారని మండల విద్యాశాఖాధికారి గంటా వీరాంజనేయులు కొనియాడారు. శుక్రవారం మండల పరిధిలోని దాసరిపాలెం ఎంపిపి పాఠశాలలో టీచరుగా పనిచేస్తూ బదలీపై పూడివాడ శివారు కాసానివారిపాలెం వెళ్ళిన ఉపాధ్యాయురాలు తారను పాఠశాల ఎస్ఎంసి సభ్యులు, గ్రామస్తులు సత్కరించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి. కృష్ణయ్య, ఉపాధ్యాయులు శేషుబాబు, శ్రీనివాసరావు, వనజ, ఏడుకొండలు, ఎస్ఎంసి సభ్యులు, గ్రామస్తులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

**పెద్దవరం జడ్పి హైస్కూలులో ...**

మండల పరిధిలోని పెద్దవరం జడ్పి ఉన్నత పాఠశాలలో పనిచేస్తూ బదలీపై వెళ్ళిన ప్రధానోపాధ్యాయుడు బదరీనారాయణ, ఉపాధ్యాయులు లక్ష్మణరావు, రమేష్‌బాబులను పాఠశాల ఎస్ఎంసి సభ్యులు, ఉపాధ్యాయులు సత్కరించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు వి. నరసింహారావు, ఉపాధ్యాయులు సుదర్శన్, రాఘవయ్య, అనూరాధ, రాజ్యలక్ష్మి, భాస్కరరావు, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## రంగా జయంతి వేడుకలు



చీరాల, మేజర్‌న్యూస్: స్వర్గీయ వంగవీటి మోహన రంగా 78వ జయంతి సందర్భంగా చీరాలలోని గడియారస్తంభం సెంటర్‌లో రాధా రంగా మిత్రమండలి ఆధ్వర్యంలో ఉద్యమ నేత వంగవీటి మోహన్ రంగా జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా రంగా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పిం చారు. ఈ కార్యక్రమంలో కిరణ్, నాగేశ్వరరావు, వాసు, శేఖర్, శివరామ ప్రసాద్, కిషోర్, కృష్ణమూర్తి, శ్రీనివాస్, కస్తూరి, రామకృష్ణ, శ్రీహర్ష, కోటేశ్వరి, వీరమ్మ, అరుణ, శిరీష తదితరులు పాల్గొన్నారు.



## పిహెచ్‌సిని తనిఖీ చేసిన డిప్యూటీ డైరెక్టర్

ఉలవపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని చాకిచర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని డిప్యూటీ డైరెక్టర్ ఎం.శ్రీనివాసులరెడ్డి శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేశారు. హాస్పిటల్ లోని వార్డులు, ల్యాబ్, ఫార్మసీ రికార్డులను పరిశీలించారు. డిప్యూటీ డైరెక్టర్ వెంట జిల్లా ఏఎస్ఓ రమేష్, వైద్యాధికారిణి పి.ప్రసూత వైద్య సిబ్బంది ఉన్నారు.



## డిప్యూటీ సీఎం సభకు భారీగా తరలిన ఉపాధి కూలీలు

తర్లుపాడు, మేజర్‌న్యూస్: ఉమ్మడి ప్రకాశం జిల్లా ఫ్లోరైడ్ సమస్యకు, భూగర్భజలాల సమస్యలు పరిష్కారం అయ్యేలా జల్ జీవన్ మిషన్‌తో ప్రకాశం జిల్లానీటికష్టాలకు ముగింపు పలికేందుకు మార్కాపురంలో రూ1,290లు కోట్లతో త్రాగునీటి పథకానికి శంకుస్థాపనకు ఉప ముఖ్యమంత్రి జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ వస్తున్న సందర్భంగా తర్లుపాడు నుండి ఫీల్డ్ అసిస్టెంట్ ఈర్ల తిరుపతయ్య ఆధ్వర్యంలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, బహిరంగ సభకు ఉపాధి హామీ కూలీలు బస్సులు, ఆటోలు, ఇతర వాహనాల్లో భారీగా తరలి వెళ్లారు. పని దినం కోల్పోయినా పవన్ కళ్యాణ్‌ని చూడాలనే ఆసక్తితో కూలీలు పెద్దసంఖ్యలో హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఏపీవో రమణి, ఈసీ శివారెడ్డి, ఉపాధి హామీ కూలీలు, ప్రజలు పాల్గొన్నారు.



## టిడిపి కార్యాలయంలో ప్రజాదర్బార్

చీరాల రూరల్, న్యూస్: మండలంలోని చీరాల క్యాంపు కార్యాలయంలో శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య ఆదేశానుసారం నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యకమంలో ప్రజల నుండి 155 అర్జీలు అందాయి. పెన్షన్ 50 అర్జీలు, ఇళ్ల స్థలాలు 100 అర్జీలు, ఇతర సమస్యలు 5 అర్జీలు అందాయని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కౌతరపు జనార్ధన్, గంజి పురుషోత్తం, కారంపూడి పద్మిని, కూటమి నాయకులు పాల్గొన్నారు.





# చంద్రబాబుతోనే సుపరిపాలన, రాష్ట్రాభివృద్ధి

**మొదటి పేజీ తరువాయి** మంత్రి గొట్టిపాటికి అడుగడుగునా బంతిపూలతో నీరాజనాలు పలికారు గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి తల్లికి వందనం డబ్బులు పడ్డాయా అని ఆరా తీశారు మిగిలిన అర్హులకు ఈనెల 10వ తేదీన వారి ఖాతాకు నగదు జమ అవునన్నట్టు ఆయన తెలిపారు. అర్హులకు తల్లికి వందనం పథకం ద్వారా డబ్బులు అందకపోతే తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆయన ఆదేశించారు స్థానికులు ప్రస్తావించిన చిన్న చిన్న సమస్యలపై అధికారులకు దిశా నిర్దేశం చేశారు అనంతరం జరిగిన గ్రామసభలో ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి తల్లికి వందనం పథకం ద్వారా నగదు జమ అవుతుందని అర్హులైన ప్రతి ఒక్క రైతుకు త్వరలోనే అన్నదాత సుఖీభవ పథకం ద్వారా నేరుగా వారి ఖాతాలకు నగదు జమ అవుతుందని తెలిపారు ఇప్పటికే సంవత్సరానికి మూడు సిలిండర్లు ఉచితంగా కూటమి ప్రభుత్వం పంపిణీ చేస్తుందని సంవత్సరానికి మూడు సిలిండర్ లకు వారి వ్యక్తిగత ఖాతాకు నగదు జమ అవుతుందని తెలి పారు. ఆగస్టు 15వ తేదీ నుండి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణానికి సంబంధించి ప్రభుత్వం చర్యలు తీసుకుందని తెలియజేశారు. ప్రభుత్వ పథకాలను సామాన్యునికి అందుబాటులోకి తెచ్చే ప్రయత్నంలో అర్హులకు అందకపోతే స్థానిక ప్రజా ప్రతినిధులను అధికారులను సంప్రదించాలని కోరారు. అర్హులకు న్యాయం చేసే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రభుత్వ పథకాలు సామాన్యునికి అందటంలో గ్రామ సచివాలయం నుండి మండల స్థాయి అధికారులు వరకు బాధ్యత తీసుకొని అర్హులకు న్యాయం చేయాలని దిశా నిర్దేశం చేశారు. గత వైసిపి ప్రభుత్వం ఒక్క సామాజిక పింఛను కొరతగా ఇవ్వలేదని అర్హులకు సామాజిక పింఛన్లు అందించాలని అధికారులకు ఆదేశించారు అర్హులకు ప్రభుత్వ పథకాలు 99 మందికి అందిన ఒక్క అర్హులకు అందకపోతే అది బాధ్యతగా తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. ప్రభుత్వ పథకాలపై ప్రతి అధికారి పై అధికారులతో సమన్వయం చేసుకుంటూ అర్హులకు న్యాయం చేయాలని ఆదేశించారు. అర్హులైన ఏడుగురు దివ్యాంగులకు ట్రై స్కూటీలను పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో సంతమాగులూరు వ్యవసాయ మార్కెట్ చైర్మన్ తేలప్రోలు రమేష్ బాబు తాసిల్దార్ కే రవిబాబు ఎండిఓ జ్యోతిర్మయి పంచాయతీరాజ్ ఇన్చార్జి ఏఈ వెంకట్ విద్యుత్ శాఖ ఏఈ దీపక్ రెడ్డి మండల టిడిపి సీనియర్ నాయకులు చేవూరి వాసు రెడ్డి బాపట్ల టిడిపి మహిళ కార్యనిర్వాహ కార్యదర్శి నాగు బోతు సుజాత మండల సర్పంచ్ల సంఘం అధ్యక్షులు పుట్టా వారి పాలెం సర్పంచ్ సన్నె బోయిన గురుబ్రహ్మం యాదవ్ మండల టిడిపి మహిళా అధ్యక్షురాలు కొనికి గోవిందమ్మ క్లస్టర్ ఇంచార్జ్ కంచెటి మురళి తెలుగు రైతు అధ్యక్షులు పసుపులేటి కోటేశ్వరరావు నాగు బోతు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# 11 సీట్లొచ్చినా మార్పు రాదా జగన్‌రెడ్డి

**మొదటి పేజీ తరువాయి** డా. స్వామి మాట్లాడుతూ రాష్ట్రంలో జగన్ రెడ్డి గత ఐదేళ్ల పాలన కాలంలో జరగని అభివృద్ధి కూటమి ప్రభుత్వం ఏడాదిలోనే చేసిందన్నారు. రానున్న నాలుగేళ్లు కూటమి ప్రభుత్వ పాలన స్వర్ణ యుగాన్ని తలపించనుందని చెప్పారు. రాష్ట్రం ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్నా ఇచ్చిన అన్ని హామీలు అమలు చేస్తున్నామన్నారు. జగన్ ఐదేళ్ల పాలనలో అన్ని వర్గాలను వంచన చేసి విధ్వంసం వినాశనం వైపు రాష్ట్రాన్ని తీసుకెళ్లారన్నారు. నవరత్నాల పేరుతో నవ మోసాలు చేసి రాష్ట్రంలో ఉన్న సహజ వనరులన్నిటిని వైసీపీ నాయకులు లూటీ చేశారని దుయ్యబట్టారు. జగన్ సాగించిన విధ్వంసకర పాలన ఫలితంగానే రాష్ట్ర ప్రజలు 11 సీట్లు ఇచ్చి పక్కన కూర్చో పెట్టారని అన్నారు. అయినా జగన్ వ్యవహారశైలిలో మార్పు రాలేదని మంత్రి స్వామి ఎద్దేవా చేశారు.



# వైకాపా అధికారంలోకి ఎలా వస్తుందో చూస్తాం

**మొదటి పేజీ తరువాయి** అధికారంలోకి వస్తే అంతు చూస్తామంటున్నారు. కానీ, అంతు చూడాలంటే మీరు మళ్లీ రావాలి కాదా అని పవన్ కల్యాణ్ ఎద్దేవా చేశారు. మీరు ఎలా వస్తారో మేమూ చూస్తాం అని ఛాలెంజ్ విసిరారు. ఈ తరుణంలో వైసీపీ మీద నాకేం కోపం లేదు. కానీ మనుషులను భయపెడితే ఊరుకోమని హెచ్చరించారు. మీకు 151 సీట్లు వచ్చినప్పుడు నేను రెండు చోట్లా ఓడిపోయినా అయిన ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఎదిరించా అని పవన్ కల్యాణ్ తెలిపారు.

### సినిమా డైలాగులు సరదాకి మాత్రమే

ప్రేక్షకులను చీర్ అప్ చేయడానికి సినిమాల్లో డైలాగులు చెప్తామని, నిజ జీవితంలో అవి బాగుండవు అని తేల్చి చెప్పారు. 'కుత్తుకలు కోస్తాం, మెడకాయలు కోస్తామంటే మేం ఏమైనా కోయించుకోవడానికి చొక్కా విప్పి చూపిస్తామా..? అని పవన్ కళ్యాణ్ ప్రశ్నించారు. నేను సినిమాల్లో నుంచి వచ్చిన కానీ నాకు సినిమా డైలాగులు చెప్పడం ఇష్టం ఉండదు. నేను చెప్పడానికి కూడా ఇబ్బంది పడుతా అన్నారు. ఈ క్రమంలో 'సింహం గడ్డం గీసుకోదు.. నేను గీసుకుంటా' అనే డైలాగులు సరదాకి మాత్రమే అని పవన్ కళ్యాణ్ తెలిపారు.

### రాబోయే రోజుల్లో పశ్చిమ ప్రకాశం అభివృద్ధి: ఇన్‌చార్జ్ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి

జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి మాట్లాడుతూ గుంటూరు, కర్నూలు, నెల్లూరు మూడు జిల్లాల్లోని వెనుకబడిన ప్రాంతాలను సమకూర్చి దశాబ్దాల క్రితం ప్రకాశం జిల్లాను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రకాశం జిల్లాలో అన్నీ ప్రాంతాలు నాటి నుండి నేటి వరకు వెనుకబడిన ప్రాంతాలని, అలాగే దాహార్తికి ఎదురు చూస్తున్న ప్రాంతాలని అన్నారు. జిల్లాలోని దొనకొండ ప్రాంతంలో లక్షలాది ఎకరాలు ఖాళీగా ఉన్నాయని, ఈ ప్రాంతంలో పరిశ్రమలు ఏర్పాటు చేస్తే ఈ జిల్లా పారిశ్రామికంగా అభివృద్ధి చెందే అవకాశం ఉంటుందని రాష్ట్ర విభజన సమయంలో చెప్పడం జరిగిదన్నారు. రానున్న రోజుల్లో ప్రకాశం జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి ఈ ప్రభుత్వం అన్ని రకాలుగా పనిచేస్తున్నదన్నారు.

### జగన్ పాలనలో నీటి ప్రాజెక్టులు నిర్వీర్యం: మంత్రి డాక్టర్ స్వామి







డా. డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి మాట్లాడుతూ పశ్చిమ ప్రకాశం ప్రజల దాహార్తిని తీర్చేందుకు 2018కి ముందే నాటి ఎన్డీఏ ప్రభుత్వం ఈ తాగునీటి సరఫరా ప్రాజెక్టుకు రూ. 650 కోట్లు కేటాయించిందని, 2019 లో మళ్లీ టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఉంటే ఈపాటికి ప్రాజెక్టు పూర్తయ్యేదన్నారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల నేడు ఈ ప్రాజెక్టు వ్యయం నేడు రూ.1290 కోట్లకు పెరిగిందన్నారు. ఏడాదిలోనే ప్రకాశం జిల్లాలో రూ.165 కోట్లతో సిమెంట్ రోడ్లు, సైడ్ కాలువలు నిర్మాణం చేశామన్నారు. ప్రభుత్వ కార్యాలయాలు చుట్టూ తిరగకుండా వాట్సప్ గవర్నెన్స్ ద్వారా ప్రజల చేతిలోకి సేవలందిస్తున్నామని, ఇచ్చిన మాటకు ప్రకారం ఇంట్లో ఎంతమంది పిల్లలున్నా తల్లికి వందనం ఇస్తున్నామన్నారు. అవినీతి రహిత పాలనే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందని మంత్రి అన్నారు. ఈ ప్రాజెక్టు ఫేజ్ 2 కింద తూర్పు ప్రకాశం ప్రాంతానికి కూడా త్రాగునీరు అందించాలని ఈ సందర్భంగా మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌ని కోరారు.

### ఏడాది సుపరిపాలనలో ప్రజలంతా ఆనందం: ఎంపి మాగుంట

ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ గత ఐదేళ్లలో కేంద్ర ప్రభుత్వం మన రాష్ట్రానికి జలజీవన్ మిషన్ పథకం కింద రూ.60 వేల కోట్లను కేటాయిస్తే రాష్ట్ర ప్రభుత్వం కేవలం రూ.2వేల కోట్లు మాత్రమే ఖర్చు చేసిందన్నారు. ఈ నేపథ్యంలో ఈ పథకాన్ని మరో రెండేళ్ల పాటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పొడిగించేలా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కె.పవన్ కళ్యాణ్ ప్రత్యేకంగా ప్రధాన మంత్రితోనూ, కేంద్ర జల వనరుల శాఖ మంత్రితోనూ మాట్లాడి ఆ మేరకు సఫలీకృతులైనట్లు చెప్పారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చెరిసగం నిధులు కేటాయించి అమలు చేసే ఈ పథకం కింద రాష్ట్ర ప్రభుత్వం రెండేళ్లలో రూ.30 వేల కోట్లు ఖర్చు చేస్తుందన్నారు. ఈ క్రమంలో ప్రకాశం జిల్లాలో ఈ ప్రాజెక్టు కింద పనులు చేపట్టేందుకు ఉపముఖ్యమంత్రి వచ్చి శంకుస్థాపన చేయటం సంతోషకరమన్నారు. ప్రకాశం జిల్లాలో రెండో విడతను కూడా ఈ పథకం కింద చేపట్టేలా ఉప ముఖ్యమంత్రి ఆలోచిస్తున్నట్లు మాగుంట శ్రీనివాసులు రెడ్డి తెలిపారు.

### పశ్చిమ ప్రాంత అభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి: ఎమ్మెల్యే కందుల

మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రానికి అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ఈ క్రమంలో వెనుకబడిన ప్రకాశం జిల్లాపై, ప్రధానంగా పశ్చిమ ప్రాంతముపై ప్రత్యేక దృష్టి పెట్టిందన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అధికారంలోకి వచ్చిన వెంటనే అమలు చేస్తుండడంతో పాటు ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అభివృద్ధిపైనా దృష్టి సారించినట్లు చెప్పారు. జిల్లా ఇన్‌చార్జ్ కలెక్టర్ ఆర్. గోపాల క్రిష్ణ మాట్లాడుతూ రాష్ట్రంలో అత్యధికంగా నీటి ఎద్దడి కలిగిన జిల్లాల్లో ప్రకాశం జిల్లా ఒకటని, ముఖ్యంగా మార్కాపురం, కనిగిరి, గిద్దలూరు, ఎర్రగొండపాలెం ప్రాంతాలలో తీవ్రమైన తాగునీటి కొరత ఉందని, ఈ త్రాగునీటి సమస్యలకు స్వల్పకాలిక పరిష్కారంగా గత రెండు దశాబ్దాలుగా త్రాగునీటిని ట్యాంకర్ల ద్వారా దాదాపు 70 శాతం ఆవాసాలకు సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. ప్రకాశం జిల్లాలో ఉన్న ఈ తీవ్ర త్రాగునీటి ఎద్దడి సమస్యలను శాశ్వతంగా పరిష్కరించడానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొని స్థిరమైన నీటి వనరులైన వెలిగొండ, రామతీర్థం, గుండ్లకమ్మ జలాశయాల నుండి శుద్ధిచేసిన తాగునీటిని సరఫరా చేయడానికి నిర్దేశిస్తూ ప్రణాళికలు సిద్ధం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఒంగోలు, కనిగిరి, గిద్దలూరు, ఎస్ ఎన్ పాడు శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్‌రావు, డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, ముత్తుముల అశోక్ కుమార్, బిఎన్ విజయకుమార్, రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ, రాష్ట్ర వ్యవసాయ మిషన్ వైస్ చైర్మన్ మారెడ్డి శ్రీనివాసరెడ్డి, ఏపీ లైవ్ స్టాక్ డెవలప్‌మెంట్ ఏజెన్సీ చైర్మన్ షేక్ రియాజ్, ఏపి మాల వెల్ఫేర్ కోఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ డా. విజయకుమార్, పంచాయతీరాజ్ శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ శశిభూషణ్, ఆ శాఖ కమిషన్ కృష్ణ తేజ, మార్కాపురం సబ్ కలెక్టర్ సహదీత్ వెంకట త్రివినాగ్, వివిధ శాఖల జిల్లా అధికారులు, పెద్ద ఎత్తున ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

సూర్య www.suryaa.com



# కలం పట్టి.. విద్యాదాతగా డాక్టర్ రామయ్య

## జిల్లాకే తలమానికంగా 'ప్రకాశం ఇంజినీరింగ్ కళాశాల'

## విద్యార్థుల గుండెల్లో చెరగని ప్రస్థానం రామయ్యది

## దేశ విదేశాల్లో 'ప్రకాశం' కళాశాల విద్యార్థిని, విద్యార్థులు



**సూర్యప్రతినిధి, ఒంగోలు**

జర్నలిస్టుగా సుదీర్ఘ అనుభవం.. విద్యావేత్తగా 20 ఏళ్ల ప్రస్థానంలో ఏది మీకు సంతృప్తినిచ్చిందని ప్రశ్నించినప్పుడు.. ఎంతోమంది విద్యార్థులను ఉన్నత స్థానాలకు ఎదిగేలా చేయడమే ఎక్కువ సంతృప్తినిచ్చిందంటారు నెల్లూరు జిల్లా కందుకూరు ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజ్, కరస్పాండెంట్ కంచర్ల రామయ్య. కరస్పాండెంట్ కంటే ఆ విద్యార్థుల గుండెల్లో డాడీగా చెరగని ముద్రవేసిన ప్రస్థానం అయనది.

ప్రతి ఏడాది ఏప్రిల్ ఒకటో తేదీన కళాశాల ప్రాంగణమంతా పండగ వాతావరణం నెలకొంటుంది. రంగురంగుల కాగితాలు, పూలదండలు, శుభాకాంక్షల ఉత్తరాలు, వాట్సప్ సందేశాలు, బహుమతులు ఇలా ఒకటేమిటి ఆరోజు రామయ్యకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతూ దేశ విదేశాల నుంచి ప్రశంసలు వెల్లువెత్తుతాయి. ప్రత్యక్షంగా వేడుకల్లో పాల్గొనే విద్యార్థులైతే 'డాడీ డాడీ' అంటూ ఆయనను అమాంతం చేతులమీద మోస్తూ భుజానకెత్తుకుంటారు. కొత్తవారికి ఆ దృశ్యం చూస్తున్నప్పుడు పిల్లల మనసుల్లో ఇంతలా అభిమానం సంపాదించుకునేలా ఆయన ఏం చేశారన్న ప్రశ్న తలెత్తుతుంది.

జర్నలిస్టుగా వివిధ విభాగాల్లో రెండు దశాబ్దాలకు పైగా పనిచేసిన అనుభవం ఆయనది. ఆయన రాసిన వార్తలు కేవలం సమాచారానికే పరిమితం కాలేదు. ఎన్నో సమస్యల పరిష్కారానికి కృషి చేశాయి. జర్నలిస్టుగా ఉద్యోగ విరమణ చేసి సొంతూరు వచ్చిన రామయ్యకు ఏదో వెలితి. నిత్యం ప్రజలతో మమేకమవ్వడం.. సమస్యల పరిష్కారాల కోసం కృషి చేయడంలో తీరిక లేకుండా గడిపిన రామయ్యకు కొన్నేళ్లపాటు ఏవేవో వ్యాపారాలు చేసినా అవేవీ సంతృప్తినివ్వలేదు. ఏదైనా చేయాలి, మళ్లీ జనంలోకి వెళ్లాలన్న తపనతో 2001లో కందుకూరులో ప్రకాశం ఇంజినీరింగ్ కళాశాలను స్థాపించారు. ఆ రోజుల్లో కళాశాలకు ఆడపిల్లలను పంపించాలంటే ఏదో తెలియని భయం వెంటాడే తల్లిదండ్రులకు రామయ్య ప్రకాశం కళాశాల గొప్ప భరోసానిచ్చేది. 'కరస్పాండెంట్‌గా నా వరకు నేను పిల్లల యోగక్షేమాలు పట్టించుకోవడంలో ఎప్పుడూ నిర్లక్ష్యం వహించేవాడిని కాదు' అంటారు ఆయన. 'ఆ చొరవే నాకు ఇద్దరు పిల్లలున్నా విద్యార్థులందరికీ తండ్రినయ్యేలా చేసిందంటారు' ఒకింత గర్వంగా..

ఇక్కడ చదువుతో పాటు రక్షణ కూడా ఉంటుందని వారి తల్లిదండ్రులు భావించేవారు. రాత్రి సమయంలో కూడా పిల్లలు తిన్నారా.. లేదా... అంటూ వారి యోగక్షేమాలు పట్టించుకుంటాం. బహుశా ఆ ప్రేమతోనే పిల్లలంతా నన్ను డాడీ అని



పిలుస్తున్నారేమో.. కాలేజీ పిల్లలందరికీ డాడీ అయ్యానంటే ఎంతో సంతోషమేస్తుంది' అంటారు రామయ్య ఉప్పొంగిపోతూ..

1973–74లో కందుకూరులో డిగ్రీ పూర్తి చేశారు. డిగ్రీ పూర్తయిన ఏడాదికే కందుకూరులో ఆయిల్ మిల్లు ప్రారంభించారు. రామయ్య 1978లో తొలిసారి పత్రికా రంగంలోకి అడుగుపెట్టారు. కందుకూరు 'ఆంధ్రజ్యోతి' ఏజెన్సీ తీసుకొన్నారు. ఏడాది నిండక ముందే ఏజెన్సీ మానుకొన్నారు. అదే సమయంలో 1978 చివరలో విజయవాడలో ఈనాడు ఎడిషన్ ప్రారంభమైంది. ఆ సందర్భంగా కందుకూరు ఈనాడు ఏజెన్సీ తీసుకొన్నారు. ఏజెంటే కాదు పేపర్ బాయి కూడా ఆయనే. అలా ప్రారంభమైన పత్రికా రంగ ప్రస్తానం కందుకూరు విలేకరిగా, జిల్లా స్టాఫ్ రిపోర్టర్‌గా హైదరాబాద్‌లో బ్యూరో ఇన్‌ఛార్జి వరకు సాగింది.

రామయ్య కలం చాలా శక్తి వంతమైనది. తప్పులుంటే ఎంతటి వారినైనా వదలకుండా తన కలంతో చీల్చి చెండాడేవాడు. ఆ నిక్కచ్చితత్త్వమే జిల్లాలో ఇప్పటికి డైనమిక్ కలెక్టర్‌గా గుర్తుండిపోయిన లోకసత్తా వ్యవస్థాపకులు డాక్టర్ ఎన్. జయప్రకాష్ నారాయణకు రామయ్యను సన్నిహితుడిని చేసింది.

1994లో ఎన్నికలలో పోటీకి సన్నద్ధం అయ్యారు. కాలం కలసి రాలేదు. నాటి పరిస్థితులకు అనుగుణంగా వ్యవహరించిన ఎన్‌టిఆర్., రామయ్యకు అవకాశం ఇవ్వలేకపోయారు. ఆ తరువాత 1995లో జరిగిన మునిసిపల్ ఎన్నికల్లోనూ కందుకూరు మునిసిపాలిటీ ఛైర్మన్ పోటీకి పార్టీ టిక్కెట్ ఇచ్చినా స్థానిక పరిస్థితులు అనుకూలించకపోవటతో పోటీకి దూరంగా ఉండిపోయారు. పిల్లలు ఉన్నత చదువులు చదువుతున్న దశలో ఇటు ఉద్యోగం లేదు.. అటు రాజకీయంగా కలిసిరాలేదు... రామయ్య మానసికంగా తీవ్ర ఆందోళనకు గురయ్యారు. చిన్నతనం నుంచి ఆత్మ విశ్వాసంతో ముందుకు సాగే రామయ్య నాటి సంధికాలంలోను ఆత్మవిశ్వాసంతో సమస్యలను అధిగమించారు.

ఆ సమయంలోనే ఇంజినీరింగ్ కళాశాల ఆలోచన పుట్టింది. అక్కడా సమస్యలు ఎదురయ్యాయి. అయినా రామయ్య చెదరని ఆత్మవిశ్వాసంతో జర్నలిస్టుగా ఏర్పరుచుకొన్న పరిచయాలను వినియోగించుకొని విజయం సాధించారు. కందుకూరుకు కలల పంటగా మిగి లిన ప్రకాశం ఇంజినీరింగ్ కళాశాలను ప్రారంభించారు. రామయ్య కాలేజికే అంకితమై చేసిన కృషి ఫలించి నేడు ప్రకాశం ఇంజినీరింగ్ కాలేజి రాష్ట్ర స్థాయిలో గుర్తింపు లభించింది. అంతే గాక అమెరికాలోని కాస్మోపాలిటెన్ యూనివర్శిటి నుంచి డాక్టరేట్ పొంది కందుకూరుకే వన్నె తెచ్చారు. ఇలా సాగిన ఈనాడు.. కాదు.. కాదు.. డాక్టర్ రామయ్య జీవితగమనాన్ని గమనించిన వారంతా రామయ్యను కష్టేఫలికి నిర్వచనంగా కొనియాడుతుంటారు.





















































# ఉప ముఖ్యమంత్రికి సాదర స్వాగతం

## హెలిప్యాడ్ వద్ద పుష్పగుచ్ఛాలు అందజేసిన మంత్రులు ఆనం, డాక్టర్ స్వామి, ఎంపి మాగుంట, ఎమ్మెల్యేలు, ముఖ్యనేతలు, జిల్లా ఉన్నతాధికారులు

మార్కాపురం, మేజర్‌న్యూస్: మార్కాపురం పర్యటనకు విచ్చేసిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కల్యాణ్‌కు సాదర స్వాగతం పలికారు. హెలిప్యాడ్ వద్ద పుష్ప గుచ్ఛాలతో రాష్ట్ర మంత్రులు ఆనం రామనారాయణరెడ్డి, డాక్టర్ డోలా బాలవీరాంజనేయస్వామి, ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డితో పాటు ప్రకాశం జిల్లాకి చెందిన శాసన సభ్యులు కందుల నారాయణరెడ్డి, బి.ఎన్.విజయ్‌కుమార్, దామచర్ల జనార్ధనరావు, ముత్తుముల అశోక్‌రెడ్డి, డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి,



ఆంధ్రప్రదేశ్ టూరిజం డెవలప్మెంట్ కార్పోరేషన్ ఛైర్మన్ నూకసాని బాలాజీ, మాల వెల్ఫేర్ డెవలప్మెంట్ కార్పోరేషన్ ఛైర్మన్ డా.పెదపూడి విజయ్ కుమార్, ఏపి అగ్రి మిషన్ ఛైర్మన్ మారెడ్డి శ్రీనివాసరెడ్డి, మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి, జనసేన పార్టీ జిల్లా ఇంఛార్జ్ షేక్ రియాజ్, మార్కాపురం జనసేన ఇంఛార్జ్ ఇమ్మడి కాశీనాథ్, పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ ప్రధాన కార్యదర్శి శశిభూషణ్ కుమార్, కమిషనర్ కృష్ణతేజ, జిల్లా ఇన్‌చార్జ్ కలెక్టర్ గోపాలకృష్ణ, ఎస్పీ ఏఆర్ దామోదర్‌లు సాదర స్వాగతం పలికారు. అనంతరం డిప్యూటీ సీఎంకు ఘన వీడ్కోలు పలికారు.





# ఏడాది పాలన వివరిస్తూ.. ప్రజల సమస్యలను తెలుసుకుంటూ..

## 43వ డివిజన్‌లో జరిగిన 'సుపరిపాలనలో తొలి అడుగు'లో ఎమ్మెల్యే దామచర్ల

ఒంగోలు, మేజర్‌న్యూస్ :మీకు ఏ కష్టం రానివ్వను, ఎన్నికల్లో ఇచ్చిన ప్రతీ హామీని అమలు చేస్తా, అభివృద్ధిలో ఒంగోలును రూపు రేఖలు మారుస్తానని ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ అన్నారు. శుక్రవారం సాయంత్రం నగరంలోని 43వ డివిజన్‌లోని శ్రీరాంకాలనీ సంగం కాలనీ వద్ద నుండి 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమాన్ని చేపట్టారు. ఎమ్మెల్యే దామచర్ల ఇంటింటికి వెళ్లి కాలనీవాసులను అప్యాయంగా పలకరించారు. ఏడాది సుపరిపాలనను వివరించారు. అదే విధంగా స్థానిక సమస్యలపై ఆరా తీశారు. స్థానిక ప్రజలు చెప్పిన సమస్యల పరిష్కారానికి వేగవంత చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. దామచర్ల వెంట డివిజన్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు ఉన్నారు.

సూర్య www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

# 'సుపరిపాలన తొలి అడుగు'లో ఆనందబాబు



చుండూరు(భట్టిప్రోలు) మేజర్ న్యూస్: కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా చుండూరు లో జరిగిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమము లో వేమూరు శాసన సభ్యులు నక్కా ఆనందబాబు పాల్గొన్నారు.

చుండూరు గ్రామము లోని ఇంటి ఇంటికి వెళ్లి ఏడాది కాలంలో గ్రామంలో చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించి పాంప్లెట్ రూపంలో అందజేసి,అలాగే వారు ఎదుర్కొంటున్న సమస్యలను నోట్ చేసుకొని ఆ సమస్యలను త్వరితగతిన పూర్తి చేసేందుకు కృషి చేస్తానని తెలియజేశారు. ఈ డోర్ టు డోర్ కార్యక్రమాన్ని మై టిడిపి ఆప్ ద్వారా అప్డేట్ చేశారు. అనంతరం చుండూరు మండల తెలుగుదేశం పార్టీ విస్తృత స్థాయి సమావేశం ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వేమూ రు శాసనసభ్యులునక్కా ఆనందబాబు పాల్గొ న్నారు. ఈ సమావేశంలో మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం అధికారులకు వచ్చి ఏడాది కాలం పూర్తి చేసుకున్న సందర్భంగా సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమాన్ని గ్రామ గ్రామాన ఇంటింటికి తీసుకువెళ్లాల్సిన బాధ్యత పార్టీ కార్యకర్తలు, నాయకుల మీద ఉందన్నారు.ప్రతిరోజు 25 నుంచి 30 గృహాలను సందర్శించి ఈ సంవత్సర కాలంలో కూటమి ప్రభుత్వం చేసిన పనులను అలాగే గ్రామంలో జరిగిన అభివృద్ధి పనులను వారికి తెలియజేసి,ఇంకా వారి సమస్యలు ఏమైనా ఉంటే వాటిని నోట్ చేసు కొని తన దృష్టికి తీసుకురావాలన్నారు. డోర్ టు డోర్ క్యాంపెయిన్ చేసినప్పుడు వెంటనే అక్కడే మై టిడిపి ఆప్ లో ప్రోగ్రాంను అప్డేట్ చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో చుండూరు మండల తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## పదవులకే వన్నె తెచ్చిన నాయకుడు రోశయ్య

చీరాల, మేజర్‌న్యూస్: మాజీ గవర్నర్, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య జయంతి సందర్భంగా చీరాల మహాత్మాగాంధీ క్లాత్ మార్కెట్ వద్ద ఆయన విగ్రహానికి ఎమ్మెల్యే మాల కొండయ్య పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాలకొండయ్య మాట్లాడుతూ దీర్ఘకాలం పాటు రాజకీయ జీవితంలో ఉండి పదవులకే వన్నె తెచ్చిన గొప్ప నాయకుడు రోశయ్య అని చెప్పారు. పదహారు సార్లు బడ్జెట్ ప్రవేశపెట్టి ఆర్థిక గణాంకాలతో ప్రత్యార్థులకు ఘాటుగా సమాధానం చెప్పే వ్యక్తి రోశయ్య అని అన్నారు. చీరాల నుండి గెలిచి ఆర్థిక శాఖ మంత్రిగా ముఖ్యమంత్రి స్థాయికి ఎదిగిన మహెూన్నత వ్యక్తి ఆయన అని కొనియాడారు. అజాత శత్రువుగా పేరొందిన రోశయ్య ఈ రోజు లేకపోవడం బాధాకరమన్నారు. ఏఎంసి చెర్మన్ కౌతవరపు జనార్దన్, గుంటూరు మాధవరావు, ప్రభాకర్ రావు, చంద్రశేఖర్, శ్రీనివాసరావు పాల్గొన్నారు.



## అల్లూరికి నివాళులర్పించిన సర్పంచ్ శివనాగేశ్వరి

పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: మండలంలోని భవనం వారి పాలెం గ్రామపంచాయతీ కార్యాలయంలో అల్లూరి సీతారామరాజు జయంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి గ్రామ సర్పంచ్ మోదుగుల శివ నాగేశ్వరి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో 6 వార్డు నెంబర్ మోదుగుల శంకర్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి, వీఆర్వో, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థి విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు



రేపల్లె, మేజర్‌న్యూస్: నియోజకవర్గంలోని నాయి బ్రాహ్మణ విద్యార్థిని విద్యార్థులకు గుంటూరు టాగూర్ నాయి బ్రాహ్మణ ఎడ్యుకేషన్ సొసైటీ ఆధ్వర్యంలో 2024- 25 సంవత్సరంలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు అందించనున్నట్లు నాయి బ్రాహ్మణ సంఘం నాయకులు యడ్లపల్లి కిషోర్ బాబు తెలిపారు.పదవతరగతి,ఇంటర్, డిగ్రీ, పీజీ, మెడిసిన్, నీట్, ఇంజనీరింగ్, కోర్సులో రాష్ట్ర జిల్లా స్థాయిలో ర్యాంక్ లు సాధించిన వారికి గోల్డ్ మెడల్ తో సత్కారం ఇంటర్ డిగ్రీ పదో తరగతి మంచి ఫలితాలు సాధించిన వారికి నగదు బహుమతులు అందిస్తారని తెలిపారు. విద్యార్థులు ఠాగూర్ నాయి బ్రాహ్మణ ఎడ్యుకేషన్ సొసైటీ ఆదిత్య నగర్ గుంటూరుకు తమ పూర్తి సమాచారాన్ని అందజేయాలని పూర్తి వివరాలకు 9347 15 9811 నెంబర్ ను సంప్రదించాలని కోరారు.



## హైస్కూల్లో వాటర్ ప్లాంట్ ప్రారంభం

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన సి.ఎస్.పురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రభుత్వం మంజూరు చేసిన శుద్ధిజల వాటర్ ప్లాంట్ శుక్రవారం ప్రధానోపాధ్యాయురాలు షేక్ ఖాదరున్నీసాబేగం, పియంసి చైర్మన్ హుస్సేనుబీ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం విద్యావ్యవస్థను అన్నిరంగాల్లో అభివృద్ధి చేయడానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నట్లు పాఠశాలలో విద్యార్థులకు అవసరమైన అన్నివసతులు కల్పిస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా విద్యార్థులకు కార్పొరేట్ విద్యను అందిం చాలని నాణ్యమైన మధ్యాహ్న భోజనం, పుస్తకాలు, యూనిఫామ్ దుస్తులు ఇచ్చి సాంకేతికతను అందించి ఉన్నతస్థాయిలో విద్యార్థులు రాణించడానికి కృషిచేసి విద్యార్థులకు స్వచ్ఛమైన శుద్ధిజలనీరు అందించాలని వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థులు ఉన్నారు.

## ఎమ్మెల్యే సొంత నిధులతో వృద్ధుడికి పెన్షన్ పంపిణీ



గిద్దలూరు, మేజర్‌న్యూస్: గిద్దలూరు పట్టణం, 2వ వార్డులో సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో భాగంగా 2 వ తేదీన బుధవారం ఉదయం గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి ఇంటింటికి పర్యటిస్తున్న సమయంలో మోడీగారి పుల్లయ్య అనే వృద్ధుడు తనకు పెన్షన్ రావటంలేదని ఎమ్మెల్యే గారికి తెలియచేయగా వెంటనే ఎమ్మెల్యే అధికారులకు ఫోన్ చేసి విచారించగా నూతన పెన్షన్ కొరకు దరఖాస్తు చేసుకునేందుకు వెబ్సైట్ ఓపెన్ కాలేదని తెలుపగా, నూతన పెన్షన్ మంజూరు అయ్యేంత వరకు తన స్వంత నిధుల నుండి ప్రతీ నెల రూ. 4 వేల రూపాయలు పెన్షన్ అందచేస్తానని హామీ ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం, ఎమ్మెల్యే అశోక్ రెడ్డి గారి ఆదేశాల మేరకు స్థానిక వార్డు కౌన్సిలర్ బూనబోయిన చంద్రశేఖర్ మరియు పట్టణ అధ్యక్షులు సయ్యద్ శానేషావలి, సొసైటీ బ్యాంకు చైర్మన్ దుత్తా బాల ఈశ్వరయ్య, మైనారిటీ అధ్యక్షులు షేక్ అహ్మద్ బాషా, వలసాని వెంకటేశ్వర్లు, శ్రీనివాసులు, అంకయ్య, జిల్లెల్ల సంపత్ కుమార్, యక్కంటి సుబ్బారాయుడు, తదితర టీడీపీ నాయకులు శుక్రవారం ఉదయం 2వ వార్డులోని మోడిగారి పుల్లయ్య ఇంటి వద్దకు వెళ్లి రూ. 4 వేల రూపా యలు పెన్షన్ అందచేశారు. ఈ సందర్భంగా పెన్షన్ తీసుకున్న మోడీగారి పుల్లయ్య ఎమ్మెల్యే అశోక్ రెడ్డి గారికి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు..

## ఐదు మండలాల అధికారులతో సమీక్ష: ఎమ్మెల్యే



భట్టిప్రోలు,మేజర్ న్యూస్: ప్రభుత్వ ఆదేశాల మేరకు,ఈ రోజు గుంటూరు గౌరవ శాసన సభ్యులు నక్కా ఆనంద బాబు గుంటూరులోని తన క్యాంపు కార్యాలయంలో ఒక ప్రత్యేక సమీక్షా సమావేశం విజన్ నిజం 2047 మరియు పి 4 కార్యక్రమాల అమలుపై సమగ్ర చర్చ జరిగింది. నియోజకవర్గాభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని 15 శాతం వృద్ధిరేటు సాధించాలనే లక్ష్యంతో కార్యాచరణ ప్రణాళికలు రూపొందించామని అధికారులకు ఎమ్మెల్యే సూచించారు. సమావేశంలో ప్రాధానం జ్ గా బంగారు కుటుంబాలు, మార్గదర్శి కుటుంబాలను గుర్తించి వారికి అవసరమైన ప్రభుత్వ పథకాలు, మద్దతును అందించేందుకు చర్యలు చేపట్టాలన్నారు.ప్రతి మండలంలో వివిధ శాఖల అభివృద్ధి పనులపై సమన్వయంతో కూడిన కార్యాచరణ రూపొందించాలన్నారు. పి జి ఆర్ ఎస్ ద్వారా వచ్చిన ప్రజాసమస్యలను వేగవంతంగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు.ఈ సమావేశంలో నియోజకవర్గ అభివృద్ధికి నిర్దిష్ట దిశను ఇచ్చేలా సూచనలు చేశారు.ఈ కార్యక్రమం లో 2047 విజన్ కి సంబందించి వేమూరు నియోజకవర్గం ప్రత్యేక అధికారి బాపట్ల డి ఆర్ డి ఎ పి డి,వేమూరు నియోజకవర్గానికి చెందిన అయిదు మండలాల మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే వాస్తవాలు తెలుసుకుని మాట్లాడాలి: కోన



పిట్టలవానిపాలెం మేజర్ న్యూస్: స్థానిక ఎమ్మెల్యే వాస్తవాలు తెలుసుకొని మాట్లాడాలని కోన రఘుపతి అన్నారు. మండలంలోని ఖాజీపాలెం గ్రామంలో ఉన్న కళ్యాణ మండపం లో వైయస్సార్సీపి ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా బాపట్ల సమన్వయకర్త కోన రఘుపతి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కోన మాట్లాడుతూ బాపట్ల ఎమ్మెల్యే నోటికి ఏది వస్తే అది మాట్లాడడం కరెక్ట్ కాదు అన్నారు. ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం లో బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు బుధవారం 9 వ వార్డులో పర్యటిస్తూన్న సంద ర్భంలో బోయన శివమ్మ అనే మహిళ పార్టీ మారలేదన్న అక్కసుతో పెన్షన్ తీసి వేసారని మాట్లాడడం జరిగినది. కానీ వాస్తవ పరిస్థితి చూస్తే ఆ మహిళకు ఒక కూతురు(బోయినశిరీష) ఒక కొడుకు ఉన్నారు. నాడు జగనన్న ప్రభుత్వ హయాంలో ఆమె కూతురుకు టీచర్ ఉద్యోగం వచ్చింది. టీచర్ ఉద్యోగం రావడంతో గవర్నమెంట్ నిబంధనల ప్రకారం పెన్షన్ ఆగిపోయింది, మరి కూటమి ప్రభుత్వం వచ్చి సంవత్సరం కాలం గడుస్తున్న ఆ మహిళకు వేగేశన నరేంద్రవర్మ పెన్షన్ ఎందుకు ఇప్పించలేకపోయారో సమాధానం చెప్పగలరా అని ప్రశ్నించారు.



## వైఎస్ షర్మిలకు స్వాగత ఫ్లెక్సీలు

తర్లుపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని తుమ్మల చెరువు గ్రామంలో ఏపీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైయస్ షర్మిల వస్తుందన్న ఆశ పడ్డ ప్రజలకు నిరాశ తప్ప లేదు తుమ్మలచెరువు గ్రామంలో కాసిం స్వామి పీర్ల పండుగ సందర్భంగా గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఫ్లెక్సీలు భారీగా వెలిశాయి. జిల్లా కాంగ్రెస్ పార్టీ ముస్లిం మైనార్టీ ప్రధాన కార్యదర్శి షేక్ మహబూబ్ వలి మండల పార్టీ అధ్యక్షుడు షేక్ హుస్సేన్ ఏపీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఫ్లెక్సీలను భారీగా వేయించారు. అంతేకాకుండా ఆమెను స్వయంగా ఇటీవల కలిసి పీర్ల పండుగకు ఆహ్వానించారు. వైయస్ షర్మిల పీర్లపండుగకు హాజరవుతారని ఆశపడ్డ వారికి వ్యక్తిగత కారణాలతో ఆమె హాజరు కాకపోవడంతో నిరాశపడ్డారు. తుమ్మలచెరువు గ్రామంలో జరిగే పీర్ల పండుగకు వందల వేల సంవత్సరాల చరిత్ర ఉందని కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలిపారు. గ్రామస్తులందరూ పీర్ల పండుగ సందర్భంగా ఖాసీం స్వామి పీర్లకుపూజలు నిర్వహించి మొక్కులు చెల్లించారు. పీర్లపండుగ సందర్భంగా భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించినట్లుగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మహబూబ్ వలి, షేక్ హుస్సేన్ తెలిపారు. భవిష్యత్తులో షర్మిల తమ గ్రామానికి తప్పక వస్తుందని వారు అన్నారు.

## సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి: డివైఎఫ్ఐ పిలుపు

ఒంగోలు, మేజర్‌న్యూస్: ఈనెల 9వ తేదీన దేశవ్యాప్తంగా జరిగే సార్వత్రిక సమ్మెకు భారత ప్రజాతంత్ర యువజన సమైక్య జిల్లా కమిటీ సంపూర్ణ మద్దతు తెలియజేస్తుంది. ఈ సమ్మెలో యువతీ యువకులు, నిరుద్యోగులు పాల్గొని జయప్రదం చేయాలని డివైఎఫ్ఐ అధ్యక్ష కార్యదర్శులు కెవి పిచ్చయ్య, కె.బాబు ప్రకటన ద్వారా తెలియచేశారు. కార్మిక చట్టాలను కేంద్రంలో బిజెపి ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రధాని మోదీ కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్ బిల్లును తిసుకురావటం కార్మికులకు అన్యాయం చేయడమే, ఈ పాటికే ఉన్న ఎనిమిది గంటల పని విధానాన్ని రద్దుచేసి ఇప్పుడు 10 గంటల పని విధానాన్ని తీసుకొచ్చిందన్నారు. కార్మిక కర్షక సమస్యలను పరిష్కరించకుండా దేశాన్ని అంబానీ అదానీలకు కట్టబెట్టేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రజలను ఇబ్బంది పెట్టేందుకు ప్రయత్నిస్తున్నారు. ప్రకాశం జిల్లాను వెనుకబడ్డ జిల్లాగా గుర్తించామని గతంలో చెప్పినా నేటికీ నిధులు మంజూరు చేయలేదు, అభివృద్ధికి నోచుకోలేదు అన్నారు. విశాఖ పట్నం ఉక్కు పరిశ్రమకు, కడప ఉక్కు పరిశ్రమకు వెంటనే నిధులు మంజూరు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ నెల 21 నుండి జరిగే పార్లమెంట్ సమావేశాలకు ముందే ఈ నెల 18,19 తేదీలలో ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద ధర్నా, భారత ప్రజాతంత్ర యువజన సమైక్య డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో యువతి యువకులు మరియు నిరుద్యోగులతో మహాధర్నా నిర్వహిస్తామన్నారు.

# క్విస్ ఫ్యాకల్టీ నిడమానూరి శ్రీనుకు డాక్టరేట్: అభినందించిన యాజమాన్యం

ఒంగోలు, మేజర్‌న్యూస్: నగర పరిధిలోని క్విస్ కళాశాల సీఎస్ఈ డిపార్ట్ మెంట్‌కి చెందిన ఫ్యాకల్టీ నిడమానూరి శ్రీను డాక్టరేట్ అందుకున్నారు. చెన్నైలోని భారత్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ అండ్ రిసెర్చ్ నుంచి ఆయన డాక్టరేట్ పొందారు. 'కస్టమర్ ఫీడ్ బ్యాక్ క్లాసిఫికేషన్ యూజింగ్ బై డైరెక్షనల్ లాంగ్ షార్ట్ టర్మ్ మెమొరి అండ్ ఫజ్జీలాజిక్' అంశంలో డాక్టర్ శివరామన్ గైడ్ షిప్‌లో రిసెర్చ్ చేశారు. మారుతున్న ఈ ప్రపంచంలో వినియోగదారుల సంతృప్తికర స్థాయి ఆధారంగా, వారు ఇచ్చే ఫీడ్ బ్యాక్‌లను కంప్యూటర్ ఆధారిత ప్రజ్ఞను వినియోగించి వివిధ రకములైన ఆవర్తనములలో ముఖ్యంగా విహారయాత్ర విభాగం తదితర రంగాల్లోని వ్యవస్థల్లో వినియోగించి, ఆయా రంగాలను అభివృద్ధి చేసుకునేందుకు ఈ పరిశోధన



ఉపయోగపడుతుంది. ట్రిప్ అడ్వైజరీల్లో కస్టమర్లు ఇచ్చే టెక్స్ట్ ఆధారిత అభిప్రాయాలను విశ్లేషించి వారి భావోద్వేగం లేదా ఉద్దేశ్యాన్ని అర్థం చేసుకుని ఫీడ్ బ్యాక్ ఇచ్చేందుకు కూడా సహాయపడుతుంది. తద్వారా ఆయా రాష్ట్రాల్లోని పర్యటక శాఖ టూరిస్టు ప్రదేశాల్లో సౌకర్యాలు తదితర అంశాలను మెరుగు పరుచుకుని, టూరిజంని డవలప్ చేసుకునేందుకు ఉపయోగపడుతుంది. ఈఅంశంపై జాతీయస్థాయిలో, అంతర్జాతీయ స్థాయిలో పేపర్లను పబ్లిష్ చేసి పరిశోధన చేసినందుకు శ్రీనుకి డాక్టరేట్ పట్టా అందించారు. ఈ సందర్భంగా డాక్టర్ నిడమానూరి శ్రీనును విద్యాసంస్థల అధినేత డాక్టర్ నిడమానూరి సూర్య కల్యాణ్ చక్రవర్తి, ఎగ్జిక్యూటివ్ వైస్ ఛైర్మన్ డాక్టర్ గాయత్రి అభినందించారు. కార్యక్రమంలో క్విస్ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వై.వి. హనుమంతరావు, సీఎస్ఈ డిపార్ట్ మెంట్ హెచ్‌వోడీ డాక్టర్ బుజ్జిబాబు పాల్గొన్నారు. పీహెచ్‌డీ చేసేందుకు సహకరించిన కాలేజి యాజమాన్యానికి, హెచ్‌వోడీకి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## ఎంఆర్‌పి ధరలకు మద్యం అమ్మకాలు జరపాలి

### చీమకుర్తి ఎక్సైజ్ సిఐ ఎం.సుకన్య



చీమకుర్తి, మేజర్‌న్యూస్: మద్యం షాపులలో ఎం. ఆర్. పి., ధరలకు మాత్రమే మద్యం అమ్మకాలు జరపాలని, లేని యెడల కఠిన చర్యలు తీసుకుంటామని చీమకుర్తి ఎక్సైజ్ సీఐ ఎం సుకన్య తెలిపారు. ప్రకాశం జిల్లా ప్రోహిబిషన్ మరియు ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఆదేశాలు మేరకు చీమకుర్తి ప్రోహిబిషన్ & ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ (ఎం. సుకన్య) చీమకుర్తి ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని 18 మద్యం షాపుల లైసెన్సు లతో మీటింగ్ పెట్టి ఈ నెలలో కట్టవలసిన 6వ ఇన్‌స్టాల్ మెంట్ లైసెన్స్ ఫీజు గురించి తెలిపి, అదే విధంగా మద్యం షాపుల సమయపాలన పట్టించాలి. అనంతరం చీమకుర్తి మండలంలోని రామతీర్థం గ్రామం మరియు మర్రిచెట్లపాలెం గ్రామలలోని అనుమానిత షాపులు యందు తనిఖీ చేసిన సమయంలో అచ్చట ఎటువంటి మద్యం లభించలేదు, షాపులోని వ్యక్తులకు అనధికారికంగా మద్యం అమ్మకాలు జరిపినచో వారి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించడమైనది. తదుపరి మర్రిచెట్లపాలెం గ్రామంలోని మూడు మద్యం షాపులను తనిఖీ చేసి తగ్గు సూచనలు ఇవ్వడం జరిగింది.

## సోలార్ ప్రాజెక్ట్‌ను సద్వినియోగం చేసుకోండి



పంగులూరు, మేజర్‌న్యూస్:కేంద్రప్రభుత్వం రాయితీతో ఇస్తున్న సోలార్ ప్రాజెక్ట్‌ను ప్రజలలోకి తీసుకువెళ్లి , వారిని అవగాహన కలిగించే బాధ్యత వివో ఏ లదేనని మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారిని కె.స్వరూపరాణి అన్నారు. స్థానిక వెలుగు కార్యాలయంలో ఏపీఎం సిహెచ్ కోటేశ్వర రావు ఆధ్వర్యంలో ముఖ్య అతిథిగా ఎంపీడీవో కే స్వరూప రాణి సోలార్ ప్రాజెక్టుపై వివో ఏలకు అవగాహన కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ కరెంట్ బిల్లు సమస్యల నుండి పరిష్కార మార్గం సోలార్ ప్రాజెక్టు ఒక్కటేనని, బ్యాంకులో రిజిస్ట్రేషన్ చేయించుకుని కేంద్రప్రభుత్వం రూ.2లక్షల10వేలతో గల ఈ ప్రాజెక్టు రూ.78వేలు సబ్సిడీ అందిస్తుందన ఈరుణాన్ని ఈ ఎం ఐ పద్ధతిలో రుణాన్ని తిరిగి చెల్లించాలన్నారు. శ్రీనిధి స్త్రీనిధి మేనేజర్ నాగ శంకర్, మండల సమైక్య అధ్యక్షురాలు మాధవి, మండల సమైక్య సభ్యురాలు వి కమలాదేవి, సీసీలు సురేష్ ,చంద్రశేఖర్ వివో ఏలు పాల్గొన్నారు.



## వగ్గంపల్లిలో బదిలీ ఉపాధ్యాయులకు ఘన సన్మానం

పామూరు, మేజర్‌న్యూస్: మండలంలోని వగ్గంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విధులు నిర్వహించి బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు శుక్రవారం పాఠశాల ఆవరణంలో ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఉపాధ్యాయుల సేవలను గుర్తించి గ్రామస్థులు, యాజమాన్యం, విద్యార్థులు హృద్యంగా అభినందించారు. ఈ సందర్భంగా పి.తిరుపతిరెడ్డి, సుమలత, కల్పన, సునీత, కరుణ బదిలీపై ఇతర పాఠశాలలకు వెళ్లగా, వారిని ప్రత్యేకంగా సన్మానించారు. వారి సేవలు పాఠశాలలో చిరస్మరణీయమని పలువురు వక్తలు కొనియాడారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఎంఈఓ పి.కోటిరెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయులు విద్యార్థుల్లో నైతికత, నైపుణ్యాల పరిపక్వతకు దోహదపడాలని ఆకాంక్షించారు. గురువులు ఎక్కడ సేవలందించినా ఆదర్శంగా నిలవాలని పిలుపునిచ్చారు. మాజీ సింగిల్‌విండో అధ్యక్షుడు బైరెడ్డి జయరామిరెడ్డి మాట్లాడుతూ పాఠశాలకు మంచి మంచినీరు అందిం చేందుకు సొంత నిధులతో వారం రోజుల్లో వాటర్ ప్లాంట్ నిర్మిస్తాను అని హామీ ఇచ్చారు. రెక్కల వెంకట రమణారెడ్డి మాట్లాడుతూ పాఠశాల ఆవరణలో స్టేజీ నిర్మించేందుకు నా ఖర్చుతోనే స్టేజీ నిర్మించి ఇస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వివి నరస రాజు, విద్యాశాఖ కార్యాలయ డేటాఎంట్రీ ఆపరేటర్ ఎన్.రవికుమార్, సర్పంచ్ దేవనబోయిన సుబ్బయ్య, ఎంపీటీసీ రెక్కల అనిత, బైరెడ్డి సుధాకర్‌రెడ్డి, ఉప్పుగండ్ల సురేష్, లక్ష్మీనారాయణ, ముక్కు తిరుపతయ్య, తాళ్లూరి శివన్నారాయణ, ఉపాధ్యాయులు ఎన్.వెంకట సుబ్బయ్య, కదిరి సత్యప్రసాద్, బాషా, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## మెగా పిటిఎంకు ఏర్పాట్లు పూర్తి: ఎంఈఓ

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ఈ నెల 10వ తేదీన జరగనున్న మెగా పిటియం సమావేశాలకు మండలంలో అన్ని ఏర్పాట్లు పూర్తిచేసినట్లు ఎంఇఓ ఆర్.కొండారెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని సి.ఎస్.పురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఆరేపాలెం ప్రాథమిక పాఠశాలను ఎంఇఓ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాలల్లో విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న డొక్కాసీతమ్మ మధ్యాహ్నభోజనం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంఇఓ మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన రుచికరమైన భోజనం అందించాలని వంటశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని మెనూ ప్రకారం పెట్టాలని ప్రధానోపాధ్యాయులకు వంట నిర్వాహకులకు సూచించారు. ఈ సందర్భంగా పదవ



తేదీన నిర్వహించే మెగా పిటియం సమావేశాలను విజయవంతంగా నిర్వహించాలని అదేవిధంగా ప్రతివిద్యార్థికి మొక్కలు అందించి సంరక్షించేలా చూడాలని మొక్కలు పెంచిన విద్యార్థులకు గ్రీన్ పాసుపోర్టులు ఇవ్వాలని విద్యాభివృద్ధికి పాటుపడాలని ఎంఇఓ ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఇఓ కొండారెడ్డి, ఆయా పాఠశాలల ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

## దివ్యాంగ భవిత కేంద్రం ఆకస్మిక తనిఖీ

జరుగుమల్లి, మేజర్‌న్యూస్: ప్రత్యేక సహిత విద్యా వినికిడి బుద్ధి మాన్యం పిల్లలపై ప్రత్యేక దృష్టి సారించి పాఠశాలకు వెళ్లే రా తీర్చిదిద్దాలని సమగ్ర శిక్ష కోఆర్డినేటర్ నాగేంద్ర నాయక్ కోఆర్డినేటర్ మసలం జాలరత్నం శుక్ర



వారం జరుగుమల్లిలో ఉన్న భవిత కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. దివ్యంగా వివిధ రకాల అవసరాలు కలిగిన వారికి అందించే ఫిజియోథెరఫీ వ్యాయామ శిక్షణ గురించి అవగాహన కల్పించారు. ఇలాంటి కేంద్రాల్లో పూర్తిస్థాయిలో వినియోగించుకోవాల న్నారు. భవిత మీసో స్పర్శ ఎస్.నరసయ్య పనితీరు పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్.కోటేశ్వరరావు పాల్గొన్నారు.



## దేవస్థాన సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువెళ్లిన విజయలక్ష్మి

పొదిలి, మేజర్‌న్యూస్: మార్కాపురం జల జీవన్ మిషన్ శంఖు స్థాపన కార్యమానికి వచ్చిన ఆంధ్రప్రదేశ్ దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డిని శుక్రవారం జిల్లా బిజెపి అధికార ప్రతినిధి బెల్లంకొండ విజయలక్ష్మి, శ్రీ లక్ష్మి ప్రసన్న వెంకటేశ్వర, మాధవ స్వామి దేవస్థానం చైర్మన్ డాక్టర్ బెల్లంకొండ శ్రీనివాస రావులు మర్యాదపూర్వకంగా కలిసి దేవస్థాన సంబంధించిన పలు సమస్యలు ఆయన దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం ఒంగోలు పార్లమెంట్‌సభ్యులు మాగుంట శ్రీనివాసరెడ్డి, గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుమల అశోకరెడ్డి ,యర్రగొండపాలెం నియోజకవర్గ ఇన్చార్జి ఎరిక్షన్ బాబు లను వారు మర్యాదపూర్వకంగా కలిశారు.

## మాజీ విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్‌ను సన్మానించిన స్వర్ణకార సంఘం అధ్యక్షులు శ్రీకాంత్



పొదిలి, మేజర్‌న్యూస్: విజయవాడ నుండి పెదారికట్ల వెళ్తున్న మాజీ విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ తోలేటి శ్రీకాంత్ శుక్రవారం మార్గ మధ్యలోని పొదిలిలో కొద్దిసేపు ఆగారు. ఈ సందర్భంగా స్థానిక అమ్మవారి శాల ఎదురుగా ఉన్న గాయత్రి జువెలర్స్ వర్క్ షాప్ లో స్వర్ణకార సంఘం అధ్యక్షులు పులుకూరి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో తోలేటి శ్రీకాంత్ ను శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో స్వర్ణకార సంఘం నాయకులు యర్రజర్ల రత్నాచారి, నిల్లుపూడి చంద్రశేఖర్, లంకా సురేష్ బాబు, గురిచేపల్లి వీరనారాయణ, ఉత్తరాది బ్రహ్మయ్య, ఉత్తరాది నాగేశ్వరావు, సానాల నాగభూషణాచారి, చుండూరి బ్రహ్మం, కొత్తపల్లి బ్రహ్మం, చూడా లక్ష్మీనారాయణ, డి.అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## కొత్త విద్యుత్ బ్రేకర్స్ ఏర్పాటుతో విద్యుత్ సమస్యలకు పరిష్కారం



చీమకుర్తి, మేజర్‌న్యూస్: సుమారు20 లక్షల రూపాయల వ్యవముతో చీమకుర్తి 33/11కేవీ సబ్ స్టేషన్ నందు నూతనముగా ఏర్పాటు చేసి యున్న రెండు 11కేవీ విద్యుత్ బ్రేకర్స్‌ను విద్యుత్‌శాఖ ఈఈ. ఎం.హరిబాబు ప్రారంభించారు. ఈ సందర్భం ఆయన మాట్లాడుతూ వీటి వలన ఇప్పటి వరకు చీమకుర్తి పట్టణంలో ఉన్న కరెంట్ సమస్యలకు పరిష్కారం కలుగును అలాగే అంతరాయములు లేకుండా కరెంట్ ఇచ్చుటకు ఏర్పాటు కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మోహనరావు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ చీమకుర్తి, చంద్రశేఖర రావు, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, చీమకుర్తి, చీమకుర్తి విద్యుత్‌శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉత్సాహంగా 'సుపరిపాలనలో తొలి అడుగు'

### ఇంటింటికి కరప్రతాలు అందజేసిన ఎమ్మెల్యే బిఎన్ విజయకుమార్



నాగులుప్పలపాడు,మేజర్‌న్యూస్: సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండల పరిధిలోని ఈదిమూడి బీసీ కాలనీలో సంతనూతలపాడు నియోజకవర్గ శాసనసభ్యులు బి.ఎన్. విజయ్ కుమార్ పాల్గొని ఇంటింటికి కరపత్రాలు పంచుతూ సంవత్సర కాలంలో తెలుగుదేశం పార్టీ చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ, పథకాల లబ్ధి గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, పెద్ద సంఖ్యలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## అల్లూరి సీతారామరాజు త్యాగమే యువతకు మార్గదర్శకం

### 128వ జయంతిలో ఎస్పీ ఏఆర్ దామోదర్ ఘన నివాళి



మార్కాపురం, మేజర్‌న్యూస్: స్వాతంత్ర్య సమరయోధుడు అల్లూరి సీతారామరాజు 128వ జయంతి వేడుకలను డీఎస్పీ కార్యాలయంలో నిర్వహించారు. ఆయన చిత్రపటానికి జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్, పోలీస్ అధికారులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ సీతారామరాజు భారత స్వాతంత్ర్యం కోసం పోరాడిన మహనీయుడు, మన్యం వీరుడు. ఆయన బ్రిటీష్ సామ్రాజ్యాన్ని ఢీకొట్టేందుకు పరిమిత వనరులతో సాగించిన సాయుధ పోరాటం స్వాతంత్ర్య చరిత్రలో ఒక ప్రత్యేక అధ్యాయంగా నిలిచింది. బ్రిటిష్ పాలకుల అక్రమాలపై తిరుగుబాటుకు అనేక మందికి స్ఫూర్తిగా నిలిచారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ నాగేశ్వర రావు, మార్కాపురం డిఎస్పీ నాగరాజు, ఒంగోలు డిఎస్పీ ఆర్. శ్రీనివాసరావు, కనిగిరి డిఎస్పీ సాయి ఈశ్వర్ యశ్వంత్, సిఐలు, ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

## వంగవీటి మోహన్‌రంగా ఆశయాలను కొనసాగించాలి

### ఎంపి మాగుంట, కాపు నేతలు ఘన నివాళి



ఒంగోలు,మేజర్‌న్యూస్: వంగవీటి మోహన్‌రంగా ఆశయాలను కొనసాగించాలని ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి పిలుపునిచ్చారు. ప్రకాశం జిల్లాకాపు సంఘం అధ్యక్షుడు కొక్కిరాల సంజీవకుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం రంగా 78వ జయంతి వేడుకలు నగరంలో ఘనంగా నిర్వహించారు. రామ్ నగర్ 1వ లైన్‌లోని ఆయన విగ్రహానికి మాగుంటతో పాటు మాజీ మున్సిపల్ చైర్మన్ మంత్రి శ్రీనివాసరావు, మాజీ ఏ.యమ్.సి.ఛైర్మన్ అయినా బత్తిన ఘనశ్యామ్, డా. నారపుశెట్టి శ్రీనివాస రావు, ఉపాధ్యక్షులు నరహరి సాంబయ్య, ప్రధాన కార్యదర్శి తంజావూరి శ్రీనివాసమూర్తి, కార్పొరేటర్ పసుపులేటి శ్రీనివాసరావు, సంఘం కమిటీ సభ్యులు, కాపు నాయకులు, కాపు మహిళలు, కాపు యువత విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి, స్వీట్ హాట్, పేదవృద్ధ మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాపు సంఘం నాయకులు, రంగా అభిమానులు ట్రెజరర్, నంద్యాల శ్రీనివాసరావు, ఆర్గనైజింగ్ కార్యదర్శి ఉమ్మడిశెట్టి శ్రీనివాసరావు, అయినాబత్తిన గోపి కృష్ణ, మహిళా నాయకురాలు నక్కా ప్రమీల, పొత్తూరి రాజసులోచన, చింతలపల్లి నారాయణ, మేకల నారాయణ,పెంట్యాల శ్రీనివాసరావు, తోటి రామారావు, మిరియాల వెంకటేశ్వర్లు, సూర్నేని పోలేరయ్య, కూట శ్రీనివాసరావు, శెట్టి సుబ్రహ్మణ్యం, మారిశెట్టి చంద్రశేఖర్, బూదే రామరాజు కుమార్, వల్లంశెట్టి హనుమంతరావు అడుసుమల్లి బ్రహ్మయ్య,వాసాని అంకబాబు, అద్దేపల్లి మోహన్, దండే భాస్కర్, లింగిశెట్టి సుబ్బారావు, లింగిశెట్టి బ్రహ్మ నాయుడు, టంగా సంజీవరావు, గోదాసు వెంకటేశ్వర్లు, మందపల్లి శ్రీనివాసులు, గుమ్మడి నర్సయ్య, యమ్. కోటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ కంచర్ల రామయ్య కుటుంబ సభ్యులను పరామర్శించిన పురంధేశ్వరి

కందుకూరు, మేజర్‌న్యూస్: కందుకూరు, ప్రకాశం ఇంజనీరింగ్ కళాశాల వ్యవస్థాపకులు, శాసనమండలి ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ తండ్రి కీర్తిశేషులు కంచర్ల రామయ్య (ఈనాడు రామయ్య) చిత్రపటానికి శుక్రవారం ఎంపీ దగ్గుపాటి పురందేశ్వరి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ కుటుంబాన్ని పరామర్శించారు. తమ కుటుంబానికి రామయ్య కుటుంబానికి ఉన్న అనుబంధాన్ని ఆమె గుర్తు చేసుకున్నారు. ఈకార్యక్రమంలో కందుకూరు



బిజెపి నాయకులు పాల్గొన్నారు.



## తంగిరాలపల్లిలో సుపరిపాలనలో తొలిఅడుగు

### నూకసాని బాలాజీ, ఎరిక్షన్ బాబు, నాదెండ్ల బ్రహ్మం

పెద్దారవీడు, మేజర్‌న్యూస్: మండలంలోని తంగిరాలపల్లి గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర పర్యాటక శాఖ చైర్మన్, పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు నూకసాని బాలాజీ, యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు, పరిశీలకులు నాదెండ్ల బ్రహ్మంచౌదరి పాల్గొన్నారు. సుపరిపాలనలో భాగంగా ప్రతి ఒక్కరూ సంతోషం వ్యక్తం చేస్తున్నారని, సంక్షేమం, అభివృద్ధి దిశగా రాష్ట్రం ప్రయాణిస్తుందని తెలిపారు. అనంతరం ఇంటింటికి వెళ్లి కరపత్రాలను పంపిణీ చేసి ప్రభుత్వ సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో మండల టీడీపీ కూటమి నాయకులు, కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.



## ప్రశాంతంగా ముగిసిన డిప్యూటీ సీఎం పర్యటన

### జిల్లా ఎస్పీ దామోదర్ పర్యవేక్షణలో పటిష్ట పోలీస్ బందోబస్తు



మార్కాపురం, మేజర్‌న్యూస్: రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కల్యాణ్ మార్కాపురం పర్యటన ప్రశాంతంగా ముగిసింది. జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ పర్యవేక్షణలో పర్యటన ప్రాంతాల్లో పటిష్ట పోలీసు బందోబస్తు చేపట్టారు. తర్లుపాడు రోడ్డులో ఏర్పాటు చేసినహెలి పాడ్ వద్ద ప్రకాశం జిల్లా ఎస్పీ ఏ.ఆర్ దామోదర్ పూల మొక్కను అందజేసి సాదరంగా స్వాగతం పలికారు. త్రాగు నీటి పథకం శంకుస్థాపన, అనంతర ప్రసంగం పూర్తయ్యిన తర్వాత ఉపముఖ్యమంత్రి తిరిగి బయలుదేరారు. ఉపముఖ్యమంత్రి పర్యటన ఖరారైన దగ్గర నుండి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జిల్లా పోలీసు యంత్రాంగం భద్రతా ఏర్పాట్లు చేసి, పర్యటన ప్రశాంతంగా జరిగేందుకు అన్ని చర్యలు తీసుకొని బందోబస్తు నిర్వహించడమైనదని ఎస్పీ తెలిపారు. ఈ సందర్భంగా పోలీస్ అధికారులతో డీ-బ్రీఫింగ్ సమావేశమును మార్కాపురం డిఎస్పీ ఆఫీస్ వద్ద నిర్వహించారు. బందోబస్తు ఏర్పాట్లను విజయవంతంగా పూర్తి చేసినందుకు సభా వేదిక వద్ద విధులు నిర్వహించిన సిబ్బందిని, ట్రాఫిక్ నియంత్రణలో ఉన్న అధికారులను, మహిళా పోలీసులు, హోంగార్డులు, కమ్యూనికేషన్ సిబ్బంది, డాగ్ స్క్వాడ్, బాంబ్ స్క్వాడ్ తదితర విభాగాల అధికారులను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. ఒక పటిష్టమైన ప్రణాళికను రూపొందించుకొని, దానిని క్రమబద్ధంగా అమలు చేస్తే ఎంతటి క్లిష్టమైన కార్యక్రమమైనా విజయవంతంగా పూర్తి చేయవచ్చు. ఇందులో ప్రతి ఒక్కరి పాత్ర ముఖ్యమైనదని, ప్రతి స్థాయిలో ఉన్న సిబ్బంది సమర్ధవంతంగా



పనిచేయడం వల్లే ఈ పర్యటనను సజావుగా, ప్రశాంతంగా పూర్తిచేయగలిగాం అని తెలిపారు. పోలీసు శాఖతో పాటు ఇతర శాఖల సమన్వయంతో ఉప ముఖ్యమంత్రి పర్యటన విజయవంతంగా ముగిసిందని, అందుకు సహకరించిన అన్ని శాఖల అధికారులకు సిబ్బందికి ఎస్పీ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ నాగేశ్వరరావు, మార్కాపురం డిఎస్పీ నాగరాజు, ఒంగోలు డిఎస్పీ ఆర్. శ్రీనివాసరావు, దర్శి డిఎస్పీ లక్ష్మీనారాయణ, కనిగిరి డిఎస్పీ సాయి ఈశ్వర్ యశ్వంత్, ఏఆర్ డిఎస్పీ శ్రీనివాసరావు, సిఐలు, ఆర్ఐలు, ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

## మహనీయుల అడుగుజాడల్లో నడవాలి: గొట్టిపాటి లక్ష్మి

దర్శి, మేజర్‌న్యూస్: మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు జయంతి, జాతీయ జెండా రూపశిల్పి పింగళి వెంకయ్య వర్ధంతి, స్వామి వివేకనంద వర్ధంతి, మాజీ ముఖ్యమంత్రి కే.రోశయ్య జయంతి సందర్భంగా దర్శి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి నివాళులర్పించారు. నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి కార్యాలయంలో నాయకులు, అల్లూరి సీతారామరాజు, పింగళి వెంకయ్య, స్వామి వివేకానంద చిత్రపటాలకు





పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆ మహనీయులు చేసిన సేవలను పలువురు వక్తలు కొనియాడారు. నేటి తరం యువత ఆ మహనీయుల అడుగుజాడల్లో నడుస్తూ, దేశభక్తిని పెంపొందించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు.

# అల్లూరి సీతారామరాజు జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలి: ఎస్పీ

సూర్య ప్రతినిధి బాపట్ల : అల్లూరి సీతారామరాజు జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని నేటి యువత నాయకత్వ లక్షణాలు అలవర్చుకోవాలని జిల్లా ఎస్పీ తుషార్ డూడి సూచించారు. మన్యం వీరుడు అల్లూరి సీతా రామ రాజు జయంతిని పురస్కరించుకుని శుక్రవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో అయన చిత్రపటానికి జిల్లా ఎస్పీ పూల మాల వేసి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య చరిత్రలో అల్లూరి సీతారామరాజు ఒక మహోజ్వల శక్తి, సాయుధ పోరాటం ద్వారానే స్వతంత్రం వస్తుందని నమ్మి, దాని కొరకే తన ప్రాణాలర్పించిన యోధుడన్నారు. విశాఖపట్నం జిల్లా పాండ్రంగి గ్రామంలో సూర్యనారాయణమ్మ, వెంకటరామరాజు



దంపతులకు 1897 జూలై 4 న సీతారామరాజు జన్మించాడని తెలిపారు. చిన్నప్పటి నుండి సీతారామ రాజులో దేశభక్తి, నాయకత్వ లక్షణాలు అలవడినా యన్నారు. భారతదేశంలో బ్రిటిష్ వలస పాలనకు వ్యతిరేకంగా, మన్యం ప్రజల హక్కుల కోసం సాయుధ పోరాటాన్ని సాగించిన భారతీయ విప్లవకారుడన్నారు. ఆయన పోరాట పటిమ, విప్లవ కార్యాచరణ అనితర సాధ్యమని, అతని వీరోచిత సాహసకృత్యాలకు స్థానిక ప్రజలు అతనికి మన్యం వీరుడు, అగ్గి పిడుగు అనే బిరుదులను ఇచ్చార న్నారు. బ్రిటిష్ అధికారుల నిరంకుశ చర్యలకు వ్యతిరేకంగా పోరాడుతూ వారికి కంటిమీద కునుకు లేకుండా చేసినాడన్నారు. విప్లవాన్ని అణచివేసేం దుకు బ్రిటిష్ ప్రభుత్వం మన్యం ప్రజలను హింసి స్తుండడంతో ప్రాణత్యాగానికి సిద్ధపడి లొంగిపోయి ఆంగ్లేయుల తూటాలకు తుదిశ్వాస విడిచారని తెలి పారు. ఏఆర్ డిఎస్పీ పి.విజయసారథి, జిల్లా ఎస్.బి ఇన్స్పెక్టర్ నారాయణ, అడ్మిన్ ఆర్.ఐ మౌలు ద్దిన్, ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## వంగవీటి మోహన రంగా 78వ జయంతి వేడుకలు

బాపట్ల, మేజర్‌న్యూస్: దివంగత నాయకులు వంగవీటి మోహన రంగా 78వ జయంతి వేడుకలు బాపట్లలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా భీమవరం పాలెంలో ఉన్న వంగవీటి మోహన రంగా విగ్రహానికి కాపు సేవా సంఘం నాయకులు, జనసేన పార్టీ నాయకులు విన్నకోట సురేష్ తదితరులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జనసేన పార్టీ నాయకులు విన్నకోట సురేష్ మాట్లాడుతూ, వంగవీటి మోహన రంగా బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పలువురు స్థానిక నాయకులు, కార్యకర్తలు, రంగా అభిమానులు పాల్గొన్నారు.



## నల్లమోతువారిపాలెంలో గ్రామసభ

కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం మండలం నల్లమోతువారి పాలెం గ్రామంలో గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీటీసీ తాంద్ర సాంబశివరావు మాట్లాడుతూ గ్రామ సభ దృష్టికి వచ్చిన సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరించాలని పంచాయతీ కార్యదర్శికి సూచించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ యూనిట్ ఇన్చార్జి మాడా శ్రీనివాసరావు, టీడీపీ గ్రామ పార్టీ ఇన్చార్జి మునిపల్లె చిన్న, జనసేన ఇన్చార్జి గరిగంటి శ్రీనివాసరావు, నర్రవుల బ్రహ్మయ్య, మర్రి బాలరాజు, సాయిని రాంబాబు, పెదబాబు, సచివాలయం సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.



## శంకరయ్య సేవలు అభినందనీయం

కర్లపాలెం, మేజర్‌న్యూస్: సమయపాలన వహించి ఉత్తరాలు సకాలంలో ఇవ్వడం ద్వారా ఎందరో యువత ఉద్యోగాలు సాధించారని జిఎల్ఐ పోస్టల్ అధికారి ఉమ్మడివరపు సత్యనారాయణ అన్నారు. కర్లపాలెం పోస్ట్ ఆఫీసులో పోస్టుమాన్ గా పనిచేసిన శంకరయ్య కు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. శంకరయ్యకు శాలువా పూల మాలలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పోస్టల్ సిబ్బంది మణికంఠ, పోతర్లంక బాజి,కట్టె సురేష్, మంచాల బాబూరావు,కొండెపోగు శ్రీనివాసరావు, మస్తాన్, ఎం.పద్మారావు,జి.సతీష్, అదిశేషు, సింహారెడ్డి పాల్గొన్నారు

## సేవామూర్తులకు ఘన సత్కారం

అద్దంకి, మేజర్‌న్యూస్: పుట్టంరాజు చక్రధర్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని సాహితీ కౌముది - అద్దంకి సంస్థ ఆధ్వర్యంలో సేవా మూర్తుల సత్కార సభ అద్దంకిలోని పుట్టంరాజు కళాక్షేత్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సభకు వారణాసి రఘురామశర్మ అధ్యక్షత వహించారు.



ఈ సందర్భంగా 2024-25 రోటరీ సంవత్సరంలో రోటరీ క్లబ్ ఆఫ్ సింగరకొండ అందించిన అనుపమ సేవలకు గుర్తింపుగా రెండు గోల్డెన్ ఛాంపియన్ అవార్డులు, మూడు సిల్వర్ అవార్డులతో పాటు అత్యధిక రక్తదానాలు నిర్వహించినందుకు క్లబ్ కార్యదర్శి, రక్తదాన ప్రోత్సాహకులు చుండూరి మురళీ సుధాకర రావు ప్రత్యేక అవార్డు, పిల్లర్ ఆఫ్ ది క్లబ్ అవార్డు వీరవల్లి సుబ్బారావు, రిజనల్ బెస్ట్ ప్రెసిడెంట్ అవార్డు క్లబ్ అధ్యక్షుడు చప్పిడి వీరయ్యకు లభించాయి. ఈ సందర్భంగా సాహితీ కౌముది సంస్థ పక్షాన సేవామూర్తులు అయిన చప్పిడి వీరయ్య, చుండూరి మురళీ సుధాకరరావు, మలాది శ్రీనివాసరావులను పుట్టంరాజు శ్రీరామచంద్రమూర్తి, శైలజ, కె. పాపారావు, ఆర్. రాజశేఖర్, నిమ్మరాజు నాగేశ్వరరావు ఘనంగా సత్కరించారు. ఈ సభలో ప్రముఖ సాహితీవేత్తలు డా. యు. దేవపాలన, గాడేపల్లి దివాకరదత్తు, డి.వి.యం. సత్యనారాయణ రోటరీ సేవలను ప్రశంసిస్తూ మాట్లాడారు.క్లబ్ అధ్యక్షులు బాచిన శివధర పూర్ణచంద్రరావు, కార్యదర్శి అళహరి హరిప్రసాదు బాబు, సందిరెడ్డి శ్రీనివాసరావు, పి.యల్.వి. నరసింహారావు, కొల్లా భువనేశ్వరి, సంకా బాబు, షేక్ మస్తాన్, అన్నంగి సుబ్బారావు, అంజాద్ భాషా, లాయర్ రమేష్ కోటా అంజమ్మ, సయ్యద్ మౌలాలి, షేక్ ఖాజావలి, షేక్ పీరుసాహెబ్, జి ఎలీషా, చిన్ని కామేశ్వరరావు, నర్రాగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

రేపల్లె, మేజర్‌న్యూస్: మున్సిపల్ ఇంజనీరింగ్ ఒప్పంద కార్మికుల వేతనాలు పెంచాలని మున్సిపల్ కార్మికులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తింప చేయాలని పర్మినెంట్ కార్మికులకు పెండింగ్ బకాయిలు విడుదల చేయాలని కోరుతూ రాష్ట్రవ్యాప్త



కార్యక్రమంలో భాగంగా శుక్రవారం రేపల్లె పట్టణ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ నాయకులు అనగాని శివప్రసాద్‌కు కార్మికులు వినతి పత్రం అందచేశారు.అనంతరం ఏఐటీయూసీ బాపట్ల జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పడమటి బిక్షాలు మాట్లాడుతూ మున్సిపల్ రంగంలో ఔట్సోర్సింగ్ విధానముల పనిచేస్తున్న ఇంజనీరింగ్ కార్మికులకు పార్కు కూలీలకు, ఆఫీస్ సిబ్బందికి, టౌన్ ప్లానింగ్ సిబ్బందికి కేటగిరీల వారిగా రూ.21 వేలు, రూ. 24,500 వేతన ఒప్పందం జీవో నెంబర్ 36 ప్రకారం పెంచి కార్మికులకు అందజేయాలనీ డిమాండ్ చేశారు. మున్సిపల్ కార్మికులకు సంబంధించి పెండింగ్ లో ఉన్న 6 డి ఎ లు, రిటైర్డ్ అయిన కార్మికుల గ్రాడ్యుటి గ్రాడ్యుటి రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలనీ మున్సిపల్ ఔట్సోర్సింగ్ శుద్ధ కార్మికులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తింపచేయాలని కోరారు. మున్సిపల్ కార్మికులు మరణిస్తే కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని పాఠశాలలో పనిచేస్తున్న స్వీపర్లు, వాచ్మెన్లుకు కనీస వేతనం రూ.21 వేలు అమలు చేయాలని, మున్సిపల్ పారిశుధ్య కార్మికుల కురూ.34 వేలు అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఏఐటీయూసీ కౌన్సిల్ సభ్యులు సింగం వాణిశ్రీ, బెజ్జం ముఖర్జీ, ముత్యాల దుర్గారావు, కన్నా ఏసుబాబు, దోవ వీరస్వామి, శీలం కోటయ్య, మద్దుల రమేష్ పాల్గొన్నారు.

## గిరిజనులకు అండగా సీతారామరాజు

కర్లపాలెం, మేజర్ న్యూస్.మన్యం వాసుల కష్టాలను కడతేర్చడానికి తెల్లదొరల దోపిడీని ఎదుర్కోవడానికి గిరిజనులకు అండగా నిలిచి పోరాడిన వ్యక్తి అల్లూరి సీతారామరాజు జయంతి సందర్భంగా మండల పరిషత్ కార్యాలయంలో సీతారామరాజు చిత్రపటానికి ఎంపీడీఓ



అద్దూరి శ్రీనివాసరావు పూలమాలవేసి నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో ఈఓపిఆర్డి ఐనంపూడి శ్రీనివాసరావు, సూపరింటెంట్ రజిని, శ్రీనివాసరావు,వ్యాసాయాధికారి సమంత కుమార్,ఏ పి ఓ శ్యామ్, మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది, కార్యదర్శులు ఉన్నారు.

## పింగళి వెంకయ్యకు నివాళులర్పించిన కోన



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: జాతీయ జెండాకు రూపకల్పన చేసి తెలుగువారికి కీర్తి పతాకాన్ని అంతర్జాతీయ స్థాయిలో పింగళి వెంకయ్య ఎగురవేశారని అన్నారు బాపట్ల వైఎస్ఆర్సిపి సమన్వయకర్త కోన రఘుపతి. పింగళి 62వ వర్ధంతి సందర్భంగా శుక్రవారం బాపట్ల రైల్వే స్టేషన్ వద్ద గల ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు కోన రఘుపతి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ జెండాకు రూపకల్పన చేసే తెలుగు వారి కీర్తి పతాకాన్ని అంతర్జాతీయ స్థాయిలో ఎగురవేశారని జాతి అస్తిత్వానికి చిహ్నమైన జెండాను తీర్చిదిద్ది తెలుగువారి ఖ్యాతిని ఇనుమడింప చేశారని జాతీయ జెండా రెపరెపల్లో తెలుగువారి కనుక ప్రజలు ఇస్తూనే ఉంటుందని ఎన్నో దేశాల జండాలను పరిశీలించి ఎంతో శ్రమకూర్చి మన జాతీయ జెండాను పింగళి రూపొందించారని. 1913లో బాపట్ల టౌన్ హాల్ జరిగిన ప్రథమాంధ్ర మహాసభల్లో పాల్గొన్నారు అని స్వతంత్రోద్యమ ముఖ్య ఘట్టాలన్నిటిలో చురుగ్గా ఉండి ఉద్యమాన్ని ముందుకు నడిపించారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## అడవులదీవి నూతన ఎస్సైగా బాబురావు



నిజాంపట్నం, మేజర్‌న్యూస్: మండలంలోని అడవులదీవి పోలీస్ స్టేషన్ నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన బత్తుల బాబురావు గత కొన్ని నెలల నుండి అడవులదీవి స్టేషన్ ఇన్చార్జి ఎస్ఐగా నిజాంపట్నం ఎస్ఐ కే. .తిరుపతిరావు బాధ్యతలు చేపటి పర్యవేక్షించారు. ఈ క్రమంలో ఒంగోలు సిసిఎస్ నుండి సాధన బదిలీపై అడవు దీవి ఎస్సై గా బాబురావు శుక్రవారం బాధ్యతలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన స్టేషన్ పరిధిలో శాంతిభద్రతలు పర్యవేక్షించేందుకు కృషి చేస్తానన్నారు. ఎల్లప్పుడూ అందరికీ అందుబాటులో ఉంటూ పార్టీలకు అందంగా బాధితులకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తానన్నారు. ఎలాంటి ఆసంగీక కార్యకలాపాలు నిర్వహించితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఒక ఫ్రెండ్లీ పోలీసుల వ్యవహరిస్తామన్నారు.



## రంగాకు నివాళులర్పించిన కోన

బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వంగవీటి మోహన రంగా అందరికీ సుపరిచితుడని అన్నారు వైఎస్ఆర్సిపి బాపట్ల సమన్వయకర్త కోన రఘుపతి. బాపట్ల పట్టణంలోని బీమా వారి పాలెం లో గల వంగవీటి మోహన రంగా 78వ జయంతిని పురస్కరించుకొని ఆయన విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు బాపట్ల వైయస్సార్సీపీ సమన్వయకర్త కోన రఘుపతి. ఈ సందర్భంగా కోన మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో రంగా గురించి తెలియని వారు ఉండరని బలహీన వర్గాలకి అండగా ఉంటూ ఎన్నో పోరాటాలు చేశారని రంగాకు రాజకీయ గురువు మా తండ్రి కోన ప్రభాకర్ రావు అని అన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి పట్టణ అధ్యక్షుడు కాగిత సుధీర్ బాబు, కోకి రాఘవరెడ్డి, 16 వార్డు క్లస్టర్ ఇంచార్జ్ సాంబ చెన్నకేశవ నాయుడు, 15వ వార్డు ట్రస్ట్ ఇన్చార్జ్ తన్నీరు అంకమ్మరావు, ఇనుపగొళ్ళ రంగారావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సీతారామరాజు జయంతి వేడుకలు



కర్లపాలెం, మేజర్ న్యూస్: కర్లపాలెం మండలం ఎట్రావారిపాలెం పంచా యతీ లో మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు 128 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి గ్రామ సర్పంచ్ చీరాల వెంకటలక్ష్మి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది మచ్చా కృష్ణారెడ్డి,పాలపర్తి శ్రావణి,జి. కృష్ణవేణి,పూజశ్రీ తదితరులు పాల్గొన్నారు

సూర్య www.suryaa.com PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

# ఛలో విజయవాడ పిలుపునిచ్చిన పర్వేజ్



బాపట్ల టౌన్, మేజర్ న్యూస్: వైయస్సార్సీపి రాష్ట్ర అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు కొత్త వైద్య కళాశాలలో ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి వ్యతిరేకంగా చలో విజయవాడ కార్యక్రమానికి పిలుపునిచ్చారు వైఎస్ఆర్సిపి రాష్ట్ర విద్యార్థి కమిటీ జాయింట్ సెక్రెటరీ షేక్ పర్వేజ్. ప్రభుత్వం చేపట్టిన కొత్త వైద్య కళాశాలలకు ప్రభుత్వ ప్రైవేటు భాగస్వామ్య నమూనాను అమ్ములు చేయాలన్న నిర్ణయానికి వ్యతిరేకంగా శుక్రవారం బాపట్లలో వైయస్సార్సీపి కార్యాలయంలో జిల్లా విద్యార్థి విభాగం పత్రిక సమావేశం నిర్వహించారు. ఈ పిపిపి విధానాన్ని వెంటనే రదు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 7న ఉదయం బాపట్ల నుంచి ర్యాలీగా బయలుదేరి విద్యార్థులు విజయవాడలోని ఎన్టీఆర్ మెడికల్ యూనివర్సిటీలో వైస్ ఛాన్సలర్ కి ప్రభుత్వ ప్రైవేటు భాగస్వామ్య నమూనాను తక్షణమే రద్దు చేయాలని విద్యార్థులకు ఇబ్బంది లేకుండా చూడాలని శాంతియుతంగా నిరసన కార్యక్రమం, మెమొరాండం ఇచ్చే కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. బాపట్ల జిల్లా విద్యార్థి విభాగం అధ్యక్షులు యల్లావుల సోహిత్ యాదవ్ రాష్ట్ర విద్యార్థి విభాగం జనరల్ సెక్రటరీ మాచవరపు రవికుమార్ , పర్చూరు నియోజకవర్గ అధ్యక్షులు కాటి లక్ష్మణ్ రాష్ట్ర విద్యార్థి విభాగం కమిటీ జాయింట్ సెక్రటర షేక్ పర్వేజ్, రేపల్లె అధ్యక్షులు వసీం మొహమ్మద్ , చీరాల అధ్యక్షులు గోనబోయిన వెంకటేష్, జిల్లా విద్యార్థి యువ నాయకులు చోప్రా రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## మహెూజ్వల వ్యక్తి అల్లూరి సీతారామరాజు



కర్లపాలెం, మేజర్‌న్యూస్: మహెూజ్వల వ్యక్తి ,సాయుధ పోరాటం ద్వారానే స్వాతంత్ర్యం వస్తుందని నమ్మి తన ప్రాణాలను సైతం మన కోసం అర్పించిన వ్యక్తి అల్లూరి సీతారామరాజు అని క్షత్రియ యూత్ పెనుమెత్స వేణుగో ఓపాల్ రాజు అన్నారు. కర్లపాలెం పంచాయతీ సంఘం పాలకేంద్రం వద్ద అల్లూరి సీతారామ రాజు 128 జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వేణుగోపాల్ రాజు,నాగవర్మరాజు మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం సర్వం త్యాగం చేసారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సునీత,నక్కా సంతోష్,పెనుమెత్స వెంకటరామరాజు,హరినాధారాజు, బాపిరాజు, రామరాజు, ముదునూరి రామరాజు, బేతాళం బోజరాజు,గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



## పింగళి దీప్తి - ఖండాంతర కీర్తి

బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: జాతీయ పతాకానికి రూపకల్పన చేసి తెలుగు వారి ఖ్యాతిని దేశవ్యాప్తంగా ఇనుమడింపజేశారు పింగళి వెంకయ్య అని అన్నారు ఫోరం ఫర్ బెటర్ బాపట్ల కార్యదర్శి డాక్టర్ పిసి సాయిబాబు. పింగళి వెంకయ్య 62వ వర్ధంతి సందర్భంగా శుక్రవారం పోరం ఫర్ బెటర్ బాపట్ల ఆధ్వర్యంలో రైల్వే స్టేషన్ వద్ద గల ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సాయిబాబా మాట్లాడుతూజాతీయ పతాకానికి రూపకల్పన చేసి తెలుగు వారి ఖ్యాతిని దేశవ్యాప్తంగా ఇనుమ్మడింప చేశారని దేశ విదేశాల్లో రెపరెపలాడే మువ్వన్నెల జెండా తెలుగువారి ఘనతను చాటు తున్నది. తెలుగు వారికి అంతర్జాతీయ స్థాయిలో గౌరవ, ప్రతిష్టలను తీసుకువచ్చిన పింగళి చిరస్మరణీయులు. తెలుగువారికి తరతరాలకు తరగని పేరు, ప్రఖ్యాతు లను ఆర్జించి పెట్టిన పింగళి రుణం మనం తీర్చుకోలేనిది. జాతి అస్తిత్వానికి, మనుగడకు మూలమైన త్రివర్ణ పతాకాన్ని ఆయన మనకు అందించారు. ఈ కార్యక్రమంలో ఏవివి ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు ఉమా మహేశ్వర రావు, శ్రీనివాసరావు విద్యార్థులు పాల్గొన్నారు.



## బోరుకు మరమ్మతులు: సర్పంచ్ సురేష్ బాబు

వెలిగండ్ల, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన వెలిగండ్ల పంచాయతీ మెయిన్ ఓవర్ హెడ్ వాటర్ ట్యాంక్ కి సరఫరా చేసి బోర్ మోటర్ వైర్ తెగిపోవడంతో గత మూడు రోజుల నుంచి వెలిగండ్ల గ్రామానికి నీటి సరఫరా ఆగిపోయినది. ఈ విషయం తెలుసుకున్న వెలిగండ్ల గ్రామ సర్పంచ్ తాతపూడి సురేష్ బాబు శుక్రవారం స్పందించి దానికి రిపేరు చేపించాడు. బోర్‌కు ఉన్న వైరు పూర్తిగా తెగిపోవడంతో కొత్త కేబుల్ వైర్ అవసరమైనందున దానిని తెప్పించి తొందర్లోనే బోరును పురాణావృతం చేస్తానని ఆయన తెలిపారు. ఈ రిపేరు కార్యక్రమంలో ఉప సర్పంచ్ మాణిక్యరావు, మెకానిక్‌లు చిన్ని కృష్ణ, ఖాజావలి తదితరులు పాల్గొన్నారు.

## చెట్టుపై నుంచి జారిపడి వ్యక్తి మృతి



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: మండలం పరిధిలోని గుడిపాటిపల్లి గ్రామనికి చెందిన గోనా నాగభూషణం 53 సంవత్సరాలు చెట్టును కొట్టే క్రమంలో ప్రమాదవశాత్తు జారిపడి గాయాలవ్వగా కనిగిరి హస్పటల్‌కూ తీసుకొచ్చే క్రమంలో మార్గ మధ్యలో తుదిశ్వాస విడిచారు. నాగభూషణానికి భార్య, నలుగురు ఆడపిల్లల సంతానం కలిగి ఉన్నారు. ప్రమాద సమాచారాన్ని వెలిగండ్ల ఎస్సై కృష్ణ పావనికి తెలియజేశారు.

## ఘనంగా వంగవీటి మోహన రంగా జయంతి



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి, కాపు ఉద్యమ నాయకుడు, కాపు ముద్దుబిడ్డ దివంగత వంగవీటి మోహనరంగా జయంతి వేడుకలను శుక్రవారం మండల కేంద్రమైన సిఎస్ పురం బస్టాండు కూడలి వద్ద రంగా యువసేన నాయకులు, అభిమానులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వంగవీటి మోహన రంగా నిలు వెత్తు భారీ కటౌట్ ఏర్పాటు చేసి అభిమానుల ఆనందోత్సాహాల మధ్య కేక్ కటింగ్ చేసి ఒకరికొకరు తినిపించుకుని పలువురికి పంచిపెట్టి బాణసంచా కాల్చారు. అనంతరం స్థానికులకు మితాయిలు, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి సంక్షేమానికి అదేవిధంగా కాపులకు గుర్తింపు తీసుకువచ్చి కాపు ఉద్యమాన్ని నిర్వహించి కాపుల సంక్షేమం కోసం నిరాహారదీక్ష చేపట్టిన రాష్ట్రం లో అన్నివర్గాల ప్రజల దైవం వంగవీటి మోహనరంగా అని రంగా ఆశయాల సాధనకు ప్రతి కాపు సోదరుడు కృషిచేయాలని తెలిపి జోహార్ వంగవీటి మోహనరంగా అని అన్నారు. ఈ కార్యక్రమంలో సి.ఎస్.పురం పట్టణం సహా పరిసర గ్రామాల నుండి రంగా అభిమానులు వి విధ వర్గాల ప్రజలు, కాపుసోదరులు పాల్గొన్నారు.

## అల్లూరి సీతారామరాజు జయంతి



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: అల్లూరి సీతారామరాజు జయంతిని పురస్కరించుకొని వివేకానంద విగ్రహ సాధన కమిటీ మరియు సమరసత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో మండల కేంద్రమైన భట్టిప్రోలు వివేకానంద స్ఫూర్తి స్థల్ వద్ద ఉన్న విగ్రహాలకు శుక్రవారం ఘనంగా నివాళులర్పించారు. అదేవిధంగా స్వామి వివేకానందుని నిర్యాణం చెందిన రోజుగ కూడా ఇదే కావటం వారికి కూడా నివాళులర్పించారు. ఈ సందర్భంగా బండారు శ్రీనివాసరావు మాట్లాడుతూ 1897 జూలై 4న జన్మించి 1924 సంవత్సరంలో బ్రిటిష్ వారి తుపాకీ గుళ్ళకు గుండె చూపిన అల్లూరి బలియైపోయారన్నారు . 27 సంవత్సరాల యుక్త వయసులోనే అనేక గ్రామాల నుంచి భారత స్వాతంత్రం కోసం సాయుధ దళాన్ని ఏర్పాటు చేసి పోలీస్ స్టేషన్ల ముట్టటి ద్వారా ఆయుధాలు సేకరించి బ్రిటిష్ సామ్రాజ్యంపై భారత దేశ స్వాతంత్రం కోసం పోరాడిన మన్యం వీరుడు విప్లవ జ్యోతి అల్లూరి సీతారామరాజు మనందరికీ ఆదర్శమని, మోసంతో అతి కిరాతకంగా బ్రిటిష్ వారు అల్లూరిని కాల్చి చంపివేశారని వారి త్యాగనిరతికి భారతదేశం మొత్తం కూడా రుణపడి ఉంటుందన్నారు. .ఈ కార్యక్రమంలో రావూరి సత్యనారాయణమూర్తి ,జంజనం హేమశంకరరావు, చెన్నా ఉమామహేశ్వరరావు,పొన్నపల్లి సత్యనారాయణ, పడమట వెంకటేశ్వరరావు, చందులూరి రామకోటేశ్వరరావు,బొలిశెట్టి శ్రీనివాసరావు, క్రాప రవికుమార్,కాగిత ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అల్లూరి జయంతి వేడుకలు



మార్టూరు, మేజర్‌న్యూస్: శ్రీ అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలు శుక్రవారం రాజుగారిపాలెం గ్రామంలో రోటరీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి రోటరీ సభ్యులు పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గిరిజన ప్రజల రక్షణ కోసం తన ప్రాణాలను లెక్కచేయకుండా పోరాడిన మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు పుట్టినరోజును ఘనంగా జరుపుకోవడం మనం అదృష్టంగా భావిస్తున్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో మార్టూరు రోటరీ అధ్యక్షులు మాదాల సాంబశివరావు,పూర్వ అధ్యక్షులు తాళ్లూరి సాంబశివరావు,మద్దుమాల కోటేశ్వరరావు, చెరుకూరి నాగేశ్వరరావు కార్యదర్శి, గోనుగుంట్ల రవికుమార్ కోశాధికారి షేక్ ఖాజా హుస్సేన్, రొటీరియన్స్ పెంట్యాల లక్ష్మీనారాయణ, కొత్రపాటి సుబ్రహ్మణ్యం, మోటుపల్లి అంకయ్య, గ్రామ పెద్దలు తిరుపతిరాజు, అచ్యుతమ రాజు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు. తదనంతరం స్వీట్లు, పులిహార, కూల్ డ్రింక్స్ పంచారు.




## డెంగ్యూ వ్యాధిపై అవగాహన

చిన్నగంజాం, మేజర్‌న్యూస్: డెంగ్యూ వ్యాధి లక్షణాలు, నివారణ గురించి ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని చిన్నగంజాం ప్రాథమిక వైద్యశాల వైద్యాధికారి డాక్టర్ సిహెచ్ సిరివెన్నెల అన్నారు. శుక్రవారం మండలంలోని చిన్నగంజాం సచివాలయంలో వైద్యాధికారి డాక్టర్ సి.హేచ్ సిరివెన్నెల ఆద్వర్యంలో డెంగ్యూ వ్యాధి లక్షణాలు, నివారణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ సిహెచ్ సిరివెన్నెల మాట్లాడుతూ డెంగ్యూ వ్యాధి కారక క్రిమి ఫ్లేవీ వైరస్ గల ఆడ టైగర్ దోమ కుట్టడం ద్వారా మనుషలకు డెంగ్యూ వ్యాధి సంక్రమిస్తుందని విటి నివారణకు ఇంటి ఆవరణలో, పరిసరాలల్లో ఉండే నీటి కుంటల్లో దోమ లార్వాలను గుర్తించి, వాటి తొలగించి శుభ్రపరచాలని సూచించారు. అనంతరం సమావేశంలో మానసిక వైద్యులు డాక్టర్ సందీప్ మాట్లాడుతూ మానసిక వ్యాధి లక్షణాలు, టొబాకో గుట్కా వల్లన వచ్చే వ్యాధులు గురించి అవగాహన కల్పించారు. వ్యాధి లక్షణాలు కనపడగానే వైద్యశాలలో చికిత్స తిసుకోవాలని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ చిరంజీవి, హెల్త్ అసిస్టెంట్ మురళి, ఎంఎన్ఓ సుబ్బారావు, కావ్య, ప్రజలు పాల్గొన్నారు.



## వంగవీటి మోహనరంగా జయంతి

నిజాంపట్నం, మేజర్‌న్యూస్: బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, పేదల గుండెచప్పుడు స్వర్గీయ వంగవీటి మోహనరంగా అని టిడిపి నాయకులు అనగాని శివప్రసాద్ అన్నారు. శుక్రవారం మండలంలోని కల్లిపాలెంపంచాయితీ కోన పాలెం గ్రామంలో జనసేన నాయకులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, గ్రామంలో గ్రామ ప్రజల మధ్య రంగా78వజన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా శివప్రసాద్ మాట్లాడుతూ వంగవీటి మోహన్రంగా వ్యక్తి కాదు ఒకశక్తి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రేపల్లె నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మోపిదేవి శ్రీనివాసరావు, టిడిపి రాష్ట్ర కార్యదర్శి గూడపాటి శ్రీనివాసరావు, రేపల్లె నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు రాము కొలసాని, దాసరి వెంకటేశ్వరరావు (డివిఆర్), ఆడుసు మల్లి వెంకటేశ్వరరావు (సోములు), అడుసు మల్లి సత్యనారాయణ, అడుసుమల్లి శ్రీనివాసరావు, పుప్పాల నాగేశ్వరరావు, అడుసుమల్లి వెంకట కృష్ణారావు, మరియు జనసేన నాయకులు, టిడిపి నాయకులు, రంగా అభిమానులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# కొణిజేటి రోశయ్య రాజకీయ జీవితం ఆదర్శం



## జయంతి వేడుకల్లో డిసిసి అధ్యక్షులు సైదా ఘన నివాళి

ఒంగోలు, మేజర్‌న్యూస్ : జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య 93వ జన్మదిన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిసిసి ప్రెసిడెంట్ షేక్ సైదా పాలొని ఘన నివాళి అర్పించారు. ఆయన రాజకీయ జీవితం అంతా కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి ఆయన అలుపెరగని కృషి చేశారని గుర్తు చేశారు. వేమూరులో జన్మించిన మహనీయుడు కొణిజేటి రోశయ్య పేరు బాపట్ల జిల్లాకు నామకరణం చేయాలని షేక్ సైదా డిమాండ్ చేశారు. ఒంగోలు బాబుజీ కాంప్లెక్స్ దగ్గర ఏర్పాటు చేసిన కొనిజేటి రోశయ్య విగ్రహం దగ్గర ఉన్న వాటర్ ఫౌంటెన్, లైటింగ్ ను తొలగించడందుర్మార్గమని, వెంటనే విగ్రహం వద్ద తగిన ఏర్పాట్లు చేయాలని లేనిపక్షంలో కాంగ్రెస్ పార్టీ తరపున కొణిజేటి రోశయ్య గారి అభిమాన సంఘం తో కలిసి,కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో ఉద్యమం చేపడుతామని షేక్ సైదా అన్నారు. ఈ కార్యక్రమంలో అసంఘటిత కార్మికుల రాష్ట్ర అధ్యక్షులు, దర్శి ఇంచార్జి, కైపు వెంకట కృష్ణారెడ్డి, డిసిసి వైస్ ప్రెసిడెంట్ గోరంట్ల కోటేశ్వరరావు, సోషల్ మీడియా జిల్లా అధ్యక్షులు, అసంఘటిత కార్మికుల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, తెలగతోటి సుధీర్ వర్మ, డిసిసి జనరల్ సెక్రటరీ ఇరిగినేని వెంకట నరసయ్య, మాజీ జిల్లా అధికార ప్రతినిధి బొడ్డు సతీష్, మైనారిటీ జిల్లా ప్రధానకార్యదర్శి షేక్. మహబూబ్ వలి, బీసీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు ఈమని కోటేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు వత్సవాయి శ్రీనివాసరాజు, కందుల.కృష్ణ బాబు పాల్గొన్నారు.

## యర్రగొండపాలెం కాంగ్రెస్ ఇన్‌చార్జ్‌గా పాలపర్తి విజేష్ రాజ్



ఒంగోలు, మేజర్‌న్యూస్: పాలపర్తి విజేష్ రాజ్‌ను యర్రగొండపాలెం నియోజకవర్గ కాంగ్రెస్ సమన్వయకర్తగా నియమించారు. విజేష్ రాజ్ ఈ నియోజకవర్గానికి ఎమ్మెల్యేగా సేవలందించిన మాజీ శాసనసభ్యుడు పాలపర్తి డేవిడ్ రాజు కుమారులు. డేవిడ్ రాజు యర్రగొండపాలెం ప్రాంత అభివృద్ధికి అహర్నిశలు కృషి చేశారు. ప్రజల బాగోగులకు అంకితంగా పనిచేశారు. తండ్రి ఆశయాలను ముందుకు తీసుకెళ్లే బాధ్యతగా భావిస్తూ, ప్రజల సేవ కోసం విజేష్ రాజ్ ఈ పదవిని స్వీకరించారు. ఈ సందర్భంగా విజేష్ రాజ్ మాట్లాడుతూ నా తండ్రి చేసిన సేవలు నాకు స్ఫూర్తి. ఆయన చూపిన మార్గంలో నడుచుకుంటూ యర్రగొండపాలెం ప్రజల కోసం నేనూ పని చేస్తాను. ఈ బాధ్యత ఇచ్చిన భారత జాతీయ కాంగ్రెస్ పార్టీకి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ కమిటి అధ్యక్షురాలు వైయస్ షర్మిలా రెడ్డికి, ప్రకాశం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు షేక్ సైదాకు నా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

## మాజీ సిఎం కొణిజేటి రోశయ్యకు ఘన నివాళులు

### 100 మంది విద్యార్థులకు కంచాలు, గ్లాసులు పంపిణీ



చీమకుర్తి, మేజర్‌న్యూస్: రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, తమిళనాడు పూర్వ గవర్నర్ స్వర్గీయ కొణిజేటి రోశయ్య 92వ జయంతి సభ శుక్రవారం చీమకుర్తి మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో స్థానిక శ్రీవాసవి కళ్యాణ మండపంలో జరిగింది. ఈసందర్భంగా పలువురు ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు "కొణిజేటి రోశయ్య" చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. చీమకుర్తి మండల ఆర్య వైశ్య సంఘ అధ్యక్షులు కొండవేటి ఏడుకొండలు మాట్లాడుతూ రోశయ్య రాజకీయాల్లో పాటించిన విలువలు ఆదర్శనీయమన్నారు. ఈ సందర్భంగా గవర్నమెంట్ హైస్కూల్ విద్యార్థులు వందమందికి కంచాలు గ్లాసులు అందజేశారు. మండల ఆర్య సంఘం ఉపాధ్యక్షులు చలువాది రమేష్ సెక్రటరీ మద్ది వెంకట్రావు, ట్రెజరర్ చలువది పవన్, హరిప్రియ గ్రానైట్స్ అధినేత నూనె వెంకట సుబ్రహ్మణ్యం మాజీ అధ్యక్షులు ఆలపాటి నరసింహా రావు, నూనె శివ నాగేశ్వరరావు, నూనె హేమ సుందరం, జిల్లా సభ్యులు దుడ్డు రంగనాయకులు, కొణిజేటి శ్రీనివాసరావు, నూనె వంశి, చలువాది ప్రసాదు, అద్దేపల్లి శ్రీనివాసరావు, చలువది బాబాయ్, ఎల్లంపల్లి రంగారావు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా శ్రీ కనకదుర్గమ్మ తల్లి అభిషేకాలు



దర్శి, మేజర్‌న్యూస్: పురపాలక సంఘం అద్దంకి రోడ్డు ఎన్ఎస్పీ కాలనీలో వేంచేసి ఉన్న శ్రీకనకదుర్గ అమ్మవారి తల్లికి శుక్రవారం తెల్లవారుజామున భక్తులు అభిషేకాలు నిర్వహించితమ భక్తిని చాటు కున్నారు. అన్న వితరణ దాతలు వ్యాపారవేత్తలు చేకూరి శ్రీధర్, మాధవీ లత దంపతులు వల్లూరు వెంకటేష్, రమ్యశ్రీ దంపతులుపూజా కార్యక్రమం లో పాల్గొని కనకదుర్గమ్మ అమ్మవారికి పూజలు నిర్వహిం చారు. అనంతరం వచ్చిన భక్తులకు శ్రీధర్ దంపతులు, వెంకటేష్ దంపతులు అన్న వితరణచేశారు.

## ఘనంగా అల్లూరి జయంతి వేడుకలు



చిన్నగంజాం, మేజర్‌న్యూస్: మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు 128వ జయంతి కార్యక్రమన్ని మండల రెవెన్యూ కార్యాలయంలో తహాశీల్దార్ జె.ప్రభాకరరావు ఆధ్వర్యంలో శుక్రవారం ఘణంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో అల్లూరి చిత్రపటానికి తహాశీల్దార్ పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా తహాశీల్దార్ మాట్లాడుతూ సీతారామరాజు స్వాతంత్ర్య ఉద్యమానికి, దేశానికి చేసిన సేవలను కొనియాడారు. ఆయన దేశభక్తి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తహాశీల్దార్ జె.ప్రభాకరరావు, సర్వే డిటి సుజాత, అర్ఐ దానియేలు, విఅర్ఓలు పద్మ, ఆమంచి సత్యం, చెంచు పున్నమ్మ, నాగేశ్వరరావు, విజయ్, సిబ్బంది పాల్గొన్నారు.

## ఒంటరి మహిళకు హెల్పింగ్ హ్యాండ్ చేయూత



మార్టూరు, మేజర్‌న్యూస్: గుండె సమస్యతో చిలకలూరిపేట కొమ్మినేని వీర శంకర్రావు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఒంటరి మహిళకు పదివేల రూపాయలు హెల్పింగ్ హ్యాండ్ సభ్యులు ఆర్థిక సహాయం అందించారు. ఈ మేరకు మార్టూరు తండాలో నివసిస్తున్న బుక్యా చిలకమ్మ సుమారు 60 సంలు కలిగిన మహిళ చాలా కాలంగా భర్త ఆధారం లేక కూలి పని చేస్తూ జీవనం సాగిస్తున్నది. ఈ తరుణంలో ఆమెకు గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతుంది. విషయం తెలుసుకున్న హెల్పింగ్ హ్యాండ్ సభ్యులు దాతల సహాయంతో 10వేలు రూపాయలు ఆర్థిక సాయం చేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్షులు పఠాన్ ఖాదర్ వలి, కమిటి సభ్యులు జంపాని శ్రీనివాసరాజు, ఎస్.కె.హాబీబా, శిల్పాల కోటేశ్వరరావు పాల్గొన్నారు.

## నేటి నుంచి మర్రిపాలెంలో జిల్లాస్థాయి క్రికెట్ పోటీలు

కొనకనమిట్ల, మేజర్‌న్యూస్: మండలంలోని రేగుమానిపల్లి పంచాయితీ మర్రిపాలెంలో జిల్లా స్థాయి క్రికెట్ పోటీలు ఈనెల 5తేది నుంచి ప్రారంభం అవుతాయని నిర్వాహకులు తెలిపారు. ప్రధమ, ద్వితీయ, తృతీయ, నాలుగో బహుమతులు వరుసగా రు.40వేలు, రు. 30వేలు, రు. 20వేలు, రు. 10 వేలు చొప్పున ఉంటాయన్నారు. దాతల ద్వారా బహుమతులు క్రింద నగదు ను అందజేస్తున్నట్లు చెప్పారు.ఎంట్రీ ఫీజు రు. 600 చెల్లించాల్సి ఉంటుంది అన్నారు. వివరాలకు7036828295, 9951401917, 8639021466 లను సంప్రదించాలని కోరారు.



## కిల్కారి కాల్ సేవలు

### గర్భిణీలు, బాలింతలకు ప్రయోజనాలు

చీమకుర్తి, మేజర్‌న్యూస్ : మండలంలోని బండ్లమూడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పి.హెచ్.సి)లో కిల్కారి ప్రోగ్రాం పైన శిక్షణ ఇవ్వటం జరిగింది. కిల్కారి ప్రోగ్రాం ఆఫీసర్ రాజు కిల్కారి కాల్ సర్వీస్ పైన స్టాఫ్ కి అవగాహన కలిపించారు. కేంద్ర ప్రభుత్వం కిల్కారి ప్రోగ్రాం ను గర్భిణీ, బాలింతల కొరకు ప్రవేశం పెట్టటం జరిగింది. ఈ కిల్కారి కాల్ ద్వారా తల్లీ మరియు బిడల యొక్క ఆరోగ్య సమాచారం అందిచబడుతుంది. ఈ కిల్కారి కాల్స్ గర్భిణీ 4 వ నెల మొదలుకొని పుట్టిన బిడ్డ సంవత్సరం వరకు వస్తాయి. ఈ కిల్కారి వాయిస్ కాల్స్ వారానికి ఒకసారి గర్భిణీ, బాలింతల యొక్క మొబైల్స్‌కి వస్తాయి. కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే కిల్కారి కాల్‌నెంబర్ 012444 51660 , ఈ కాల్ నెంబర్ ని గర్భిణీలు మరియు బాలింతలు వాళ్ళ మొబైల్ లో సేవ్ చేసుకున్నట్ల అయితే కాల్ వచ్చినపుడు ఎత్తి పూర్తిగా సమాచారాన్ని వినగలుగుతారు. ఒక వెళ్ళ మరల తిరిగి ఆ సమాచారాన్ని వినాలి అంటే 14423 అనే టోల్ ఫ్రీ నెంబర్ కి చేసి వినవచ్చు. ఈ కిల్కారి సేవలను గర్భిణీలు, బాలింతలు ఉపయోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పి.హరిణి, డాక్టర్. నవీన్ , కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ ఆర్.ప్రసాద్, హెచ్.ఇ. ఓ జి. చంద్రశేఖర్ ,పి. హెచ్.ఎన్.,ఎస్తేరమ్మ , హెచ్. ఎన్.విజయ నిర్మల, హెచ్. వి.నాగలక్ష్మి., హెల్త్ సూపెర్వైసోర్ వెంకట్రావు,ఆషాలు మరియు ఏ ఎన్ ఎం లు తదితరులు పాల్గొన్నారు.

## హంస మినరల్ గ్రానైట్ క్వారీని తనిఖీ చేసిన ఒంగోలు రెవెన్యూ డివిజినల్ అధికారి



చీమకుర్తి, మేజర్‌న్యూస్: మండల పరిదిలోని బూదవాడ మరియు రాజు పాలెం – లక్ష్మీపురం గ్రామ సర్వే నెంబర్ల నందు విస్తరించి ఉన్న హంస మినరల్ గ్రానైట్ క్వారీ వారు ప్రభుత్వ భూములు మరియు వాగులను ఆక్రమించుకుని అక్రమంగా మైనింగ్ కార్యకలాపాలు నిర్వహిస్తున్నట్లు చేవుటూరి వెంకటేశ్వర్లు జిల్లా కలెక్టర్‌కు ఇచ్చిన పిర్యాదులపై శుక్రవారం ఉదయం 10.30 నిమిషాల నుండి మద్యహ్నాం 12.30 గంటల వరకు ఒంగోలు, రెవిన్యూ డివిజనల్ అధికారి కే.లక్ష్మి ప్రసన్న, చీమకుర్తి తహసిల్దార్ ఆర్.బ్రహ్మయ్య., మండల సర్వేయర్ హెరాల్డ్ మోజెస్ గ్రామ రెవిన్యూ అధికారి మరియు విలేజ్ సర్వేయర్, మైనింగ్ రెవిన్యూ ఇన్స్పెక్టర్ మరియు ఇరిగేషన్ డిపార్టుమెంటు %ూ.జు% గారితో కలిసి సదరు పిర్యాదులపై విచారణ చేసినారు. సదరు పిర్యాదులపై విచారణ నివేదికను తయారు చేసి జిల్లా కలెక్టర్ కు నివేదికను ఇవ్వడం జరుగుతుందని ఆర్డీవో తెలిపారు.

## తూర్పుకొప్పెరపాడులో మలమురుగు శుద్ధి కర్మాగారం



పంగులూరు, మేజర్‌న్యూస్: మండలస్థాయి మల మురుగు శుద్ధి కర్మాగారం నిర్మాణానికి తూర్పు కొప్పెరపాడు గ్రామములో ఎంపిక చేసినట్లు తాసిల్దార్ పి. సింగారావు శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా తాసిల్దార్ పి సింగారావు మాట్లాడుతూ తూర్పు కొప్పెరపాడు గ్రామంలో సర్వే నంబర్ 299 లోని ఎ1.00 సెంట్స్ విస్తీర్ణము గల స్థలము కేటాయించి మండల ప్రజా పరిషత్తు అధికారిని కె.స్వరూపరానికి అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఎనికిపాటి శ్రీనివాసరావు,సెక్రెటరీ ఎన్. వి. మాధవి, ఇంజినీర్ సింధుజ, ఇంజనీరింగ్ అసిస్టెంట్ వంశీకృష్ణ పాల్గొన్నారు.

సూర్య www.suryaa.com



# ఘనంగా అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలు



దర్శి, మేజర్‌న్యూస్: అల్లూరి సీతారామరాజు దేశం కోసం చేసిన సేవ, త్యాగనిరతి అందరికీ ఆదర్శ ప్రాయం కావాలని వ్యవసాయ పరిశోధన స్థానం దరిశి ప్రధాన శాస్త్రవేత్త, హెడ్, డాక్టర్ పి.సంధ్యారాణి సూచించారు. మన్యం విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు జయంతిని పురస్కరించుకొని స్థానిక వ్యవసాయ పరిశోధన స్థానంలో జయంతి సభను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సంధ్యారాణి మాట్లాడుతూ అతి చిన్న వయసులోనే ప్రజల కోసము, ఏజెన్సీ ప్రాంతంలో నివసిస్తున్న గిరిజనుల కోసం పోరాటం సాగించాడని తెలిపారు. భారతదేశంలో ప్రతి పౌరుడు కూడా అల్లూరి సీతారామరాజు త్యాగాన్ని గుర్తుంచుకొని భావితరాలకు, మన పిల్లలకు ఆయన చేసిన పోరాటాన్ని, త్యాగనిరతిని నేర్పించి ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలని తెలిపారు. కార్యక్రమంలో ప్రధాన శాస్త్రవేత్త డా. వరప్రసాద్ మరియు డాక్టర్ సుమన్ లు అల్లూరి పోరాటప టిమ ను స్వాతంత్రం కోసం ఆయన చేసిన అలుపెరుగని కార్యదీక్షతను గురించి సిబ్బందికి వివరించారు. కార్యక్రమంలో రీసెర్చ్ అసోసియేట్ హరిత బోధన బోధనేతర సిబ్బంది, టైం స్కేల్ ఉద్యోగులు పాల్గొన్నారు.



## పేదల పెన్నిధి వంగవీటి మోహనరంగా

చిన్నగంజాం, మేజర్‌న్యూస్: పేదల పెన్నిధి అందరివాడు రంగ 78వ జయంతిని సోపరాల రైల్వే గేటు సెంటర్ నందు విశ్రాంత ఉద్యోగులు, గ్రామ పెద్దల ఆధ్వర్యంలో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వంగవీటి మోహనరంగా చిత్రపటానికి పూల మాలలు వేసి ఘణంగా నివాళులు అర్పించారు. అనంతరం కేకు కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. ఈ సందర్భంగా రంగ అభిమానులు మాట్లాడుతూ పేదల కోసం కష్టపడిన మహెూన్నత వ్యక్తి రంగా అని వంగవీటి రంగా భౌతికంగా దూరమై 35 ఏళ్లు గడిచినా ప్రజల గుండెల్లో ఆయన చిరస్థాయిగా నిలిచిపోయారని అన్నారు. ఈ కార్యక్రమంలో సోపిరాల గ్రామ పెద్దలు, అభిమానులు పాల్గొన్నారు.



## చెన్నయ్య మృతి టిడిపికి తీరనిలోటు

దర్శి, మేజర్‌న్యూస్: మండలంలోని తిమ్మాయిపాలెం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త చావలం చెన్నయ్య మృతి టిడిపికి తీరనిలోటని టిడిపి నాయకులు అన్నారు. దర్శి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి కడియాల లలిత్ సాగర్ ఆదేశాలతో తిమ్మాయిపాలెం గ్రామానికి వెళ్లి చెన్నయ్య పార్థివదేహానికి పూల మాల వేసి నివాళలు అర్పించారు. ఈ కార్యక్రమంలో దర్శి మండల టీడీపీ అధ్యక్షులు మారెళ్ల వెంకటేశ్వర్లు, దర్శి పట్టణ అధ్యక్షులు పుల్లల చెరువు సత్యనారాయణ, బత్తుల శ్రీనాథ్, గ్రామ నాయుకులు రమణారెడ్డి, రామచంద్రారెడ్డి పాల్గొని తెలుగుదేశం పార్టీ వారి కుటుంబానికి అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.



## ఎస్సీల స్మశాన స్థలాల పరిశీలన

సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని ఎం.వేములపాడు గ్రామంలో ఎస్సీల స్మశానం నిమిత్తం గ్రామంలోని సర్వేనెంబర్ 201 ముసి పరివాహక పొలాల ప్రాంతాలను సంతనూతలపాడు తాహసిల్దార్ ఎస్.ఎల్. నారాయణ రెడ్డితో కూడిన బృందం శుక్రవారం పరిశీలించారు. ఈ కార్యక్రమంలో గ్రామ విఆర్ఓ షేక్ ముంతాజ్, వేములపాడు మాజీ ఉపసర్పంచ్ టిడిపి నేత బోయల్ల రంగనాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ జెండాతో ఘన నివాళి



పామూరు, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీకి నిబద్ధతతో సేవలందించిన మోపాడు గ్రామ సీనియర్ నాయకుడు పచ్చవ చిన్నపేరయ్య (70) గురువారం మృతి చెందారు. ఆయన మృతికి పార్టీ శ్రేణులు తీవ్ర సంతాపం తెలిపారు. మోపాడులో జరిగిన అంతిమ యాత్ర కార్యక్రమంలో రాష్ట్ర స్థాయి నుంచి పార్టీ నాయకులు హాజరై గౌరవంగా వీడ్కోలు పలికారు.రాష్ట్ర టీడీపీ విభిన్న ప్రతిభావంతుల కార్యదర్శి అడుసుమల్లి ప్రభాకర్ చౌదరి హాజరై చిన్నపేరయ్య పార్థివదేహంపై టీడీపీ జెండాను కప్పి ఘనంగా నివాళులర్పిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నపేర య్య పార్టీ పట్ల నిబద్ధతకు పరమావధి. ఉద్యమ దశల నుంచి నేడు వరకూ గ్రామ స్థాయిలో పార్టీకి బలమైన పునాదిని ఆయన వేసారన్నారు. ఆయన మృతి నాకు వ్యక్తిగతంగా తీరని లోటు అని ప్రభాకర్ కంటతడితో చెప్పారు. ఈ కార్యక్రమంలో పామూరు మండల తెలుగు రైతు అధ్యక్షుడు మన్నం రమణయ్య, యువత ఉపాధ్యక్షుడు రాయవరపు శ్రీకాం త్,బొట్లగూడూ రు పార్టీ అధ్యక్షుడు కోటపాటి వెంకటేశ్వర్లు, దారపునేని సుబ్బారావు, పచ్చవ బాబు, మోపాడు పార్టీ అధ్యక్షుడు మోరుబోయిన గడ్డయ్య, యూనిట్ ఇంచార్జ్ తలజాల మాధవరావు పాల్గొని నివాళులర్పించారు.

## రైతు సెమినార్‌ను జయప్రదం చేయాలి




సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: ఈ నెల 5వ తేదీన ఒంగోలులోని బృందావనం కల్యాణ మండపంలో జరిగే రైతు సెమినార్‌ను జయప్రదం చేయాలని కోరుతూ శుక్రవారం మండలంలోని పలు గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచార కార్యక్రమాన్ని రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు అబ్బూరి వెంకటేశ్వర్లు ప్రారంభించి మాట్లాడుతూ రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు లభించక రైతులు అప్పుల పాలవుతున్నారన్నారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు లేక తమ ఉత్పత్తులను కోల్డ్ స్టోరేజ్‌లలో నిల్వచెసుకుంటారన్నారు. ప్రభుత్వాలు వ్యవసాయ రంగానికి ప్రత్యేక నిధులు కేటాయించి రైతులు పండించే పంటలను కొనుగోలు చేయాలన్నారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం కార్పొరేటీకరణను విరమించుకోవాలని ఆయన డిమాండ్ చేసారు. రైతులంతా ఐక్యంగా ఉండి తాము పండించిన పంటలకు గిట్టుబాటు ధరలను సాధించుకొవాలని ఆయన కోరారు. జూలై 5న ఒంగోలు బృందావనం కల్యాణ మండపంలో జరిగే రైతు సెమినార్‌లో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు నెరుసుల వెంకటేశ్వర్లు, సీఐటీయు జిల్లా కార్యదర్శి బంకా సుబ్బారావు, రైతు సంఘం జిల్లా నాయకులు కిలారి పెద్దబ్బాయి పాల్గొన్నారు.



## టిడిపితోనే అభివృద్ధి సాధ్యం: కూరపాటి శ్రీను

ముండ్లమూరు, మేజర్‌న్యూస్: టిడిపితోనే అభివృద్ధి సాధ్యమని టిడిపి అధ్యక్షులు కూరపాటి శ్రీను అన్నారు. మండలంలోని సుంకరవారిపాలెంలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. దర్శి నియోజకవర్గం టిడిపి ఇన్చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ ఆధ్వర్యంలో అభివృద్ధి పరుగులు తీస్తుందని టిడిపి నేతలు అన్నారు. గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ గత సంవత్సర కాలంలో కూటమి ప్రభుత్వమే హయాంలో చేసిన అభివృద్ధిని సంక్షేమాన్ని ప్రజలకు తెలియజేస్తూ కరపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ బ్రహ్మం, మాజీ ఎంపిటిసి సుంకర రాఘవరెడ్డి, టిడిపి నాయకులు పాల్గొన్నారు.



## అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలు

నిజాంపట్నం, మేజర్‌న్యూస్: విప్లవ వీరుడు బ్రిటిష్ పాలకుల ఆకృత్యాలకు వ్యతిరేకంగా పోరాడిన విప్లవ యోధుడు మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు అని తాసిల్దార్ మోర్ల శ్రీనివాసరావు, మరియు ఎంపీడీవో నర్రా నాగలక్ష్మి కొనియాడారు. శుక్రవారం మండల కేంద్రమైన నిజాంపట్నం తాసిల్దార్ కార్యాలయంలో మరియు ఎంపీడీవో కార్యాలయంలో వేరువేరుగా అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఎంపీడీవో కార్యాలయంలో అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలతో పాటు జాతీయ పతాక రూపకర్త పింగళి వెంకయ్య వర్ధంతి వేడుకలు కూడా ఘనంగా జరుపుకున్నారు. వారి ఇరువురి చిత్రపటాలకు పూలదండలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ఏవో టి .లక్ష్మీకాంతమ్మ, జూనియర్ అసిస్టెంట్



రామకృష్ణ, పంచాయతీ కార్యదర్శి ఎం. శ్రీనివాసరావు, గోపి, జమీర్, హుస్సేన్, రమేష్, సిబ్బంది ఉన్నారు. తాసిల్దార్ కార్యాలయంలో వీఆర్వో శామ్యూల్ జాన్, ఆంజనేయులు, సిబ్బంది ఉన్నారు.

## పరిశప్రాంతాలు పరిశుభ్రతకు సహరించండి: ఎంపీడీవో



నిజాంపట్నం, మేజర్‌న్యూస్: షాపులలో నుండి వచ్చు చెత్తను డస్ట్ పిన్ ఉపయోగించి పంచాయతీ పారిశుద్ధ్య సిబ్బందికి అందించాలని ఎంపీడీవో నర్రా నాగలక్ష్మి షాపు యజమానులకు సూచించారు. ఈ సందర్భంగా శుక్రవారం ఉదయాన్నే ఆమె నిజాంపట్నంలో పర్యటించి మెయిన్ బజార్లో ఉన్న షాపు యజమానులతో మాట్లాడారు. షాపుల నుండి వచ్చు చెత్తను



ఎక్కడపడితే అక్కడ పార వేయకుండా పారిశుద్ధ్య సిబ్బందికి అందించాలన్నారు. అలా చేయకుండా చెత్తను షాపుల ముందు లేక బహిరంగ ప్రదేశాలలో పారవేసిన వెయ్యి రూపాయలు జరినామా విధించనున్నట్లు ఆమె హెచ్చరించారు. ఆంధ్రప్రదేశ్ పంచాయితీ చట్టం 1994 సెక్షన్ ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సందర్భంగా షాపు యజమానులకు ప్రకటన రసీదు అందజేశారు. ఆమె వెంట పంచాయతీ కార్యదర్శి ఎం. శ్రీనివాసరావు, సచివాలయ సిబ్బంది రమేష్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## 6న ఏరియా పశు వైద్యశాల వద్ద "జూనోసెస్ డే"

అద్దంకి, మేజర్‌న్యూస్: పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఈ నెల ఆరవ తేదీన ఏరియా పశు వైద్యశాల వద్ద జూనోసెస్ డే కార్యక్రమం నిర్వహించబడుతుందని ఏరియా పశు వైద్యశాల సహాయ సంచాలకులు కే వి బ్రహ్మయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో కుక్కలకు ఉచితంగా రేబిస్ టీకాలు వేయడం జరుగుతుందని అద్దంకి పట్టణ మరియు పరిసర ప్రాంతాల వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. మనుషుల నుండి పశువులకు, పశువుల నుంచి మనుషులకు సంక్రమించే వ్యాధులను జూనోటిక్ వ్యాధులు అంటారని, ఈ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన తెలిపారు.



## డంపింగ్ యార్డ్‌ను పరిశీలించిన ఎంపీడీఓ

ముండ్లమూరు మేజర్ న్యూస్. మండలంలోని శంకరాపురం గ్రామంలోని చెత్త నుండి సంపద తయారీ కేంద్రాన్ని ఎంపీడీవో ఎం. శ్రీదేవి శుక్రవారం పరిశీలించారు. అలాగే జిల్లా సీఈవో చిరంజీవి ఆదేశాల మేరకు మండలంలోని పెద్ద రావిపాడు నాయుడుపాలెం గ్రామాల మధ్య గల రోడ్డును, ముండ్లమూరు తమ్మలూరు గ్రామాల మధ్య అధ్వానంగా ఉన్న రోడ్డులను ఎంపీడీవో పరిశీలించి, ఆ రోడ్లు మరమ్మతులకు అవసరమైన నిధులకు ఎస్టిమేట్ వేసి జిల్లా అధికారులకు పంపించడం జరుగుతుందన్నారు. జిల్లా అధికారుల నుండి నిధులు మంజూరు కాగానే ఆ గ్రామాల మధ్యలోని రోడ్ల మరమ్మత్తులను పూర్తి చేసి ఆయా గ్రామాలకు వెళ్లే గ్రామస్తుల ఇబ్బందులను తొలగిస్తామని ఆమె తెలిపారు. శంకరాపురం పంచాయతీ ఐ.వి.ఆర్.ఎస్ గ్రామ పంచాయతీగా ఎన్నిక కాబడినందున, ఆ గ్రామంలో పారిశుధ్య పనులు చేపట్టాలని, ప్రతి ఇంటి నుండి విడి విడిగా తడి చెత్త, పొడి చెత్త లను తీసుకువచ్చి చెత్త నుండి సంపద తయారీ కేంద్రాలకు తరలించాలని, రోడ్లకు ఇరువైపులా ఎరువు దెబ్బలు, చెత్త వెయ్యరాదని, ఆ విధంగా ఉన్న ఎరువు దిబ్బలను చెత్త సంపద తయారీ కేంద్రంకు తరలించడం జరుగుతుందని గ్రామస్తులకు సూచించారు. గ్రామ పంచాయతీలలో పారిశుధ్య పనులు చేసే వారు, పంచాయతీ కార్యదర్శులు తడి చెత్తను, పొడి చెత్తను చెత్త సంపద తయారీ కేంద్రాలకు తీసుకువచ్చి వాటి ద్వారా వర్మీ కంపోస్ట్ తయారుచేసి వాటిని అమ్మటం వలన గ్రామంలో అభివృద్ధి పనులు చేయవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కూరపాటి మహేశ్వరి నారాయణస్వామి, కార్యదర్శులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలి: డిఎల్‌పిఓ పద్మజ



ముండ్లమూరు మేజర్‌న్యూస్: గ్రామపంచాయతీలలో పారిశుధ్య కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని డిఎల్‌పిఓ ఆర్.పద్మజ కార్యదర్శిలను ఆదేశించారు. మండలంలోని కెల్లంపల్లి, పెద్ద ఉల్లగల్లు, నూజిల్లపల్లి, శంకరాపురం గ్రామాలలోని చెత్త నుండి సంపద తయారీ కేంద్రాలను శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కెల్లంపల్లి, శంకరాపురం గ్రామపంచాయతీలు ఐ.వి.ఆర్.ఎస్ గ్రామపంచాయతీలుగా ఎంపిక అయ్యాయని, ఆ గ్రామ పంచాయతీలకు ప్రత్యేకంగా ప్రభుత్వం వారు ప్రజలకు ఫోన్ చేసి గ్రామంలోని పారిశుధ్య పనులు ఏ విధంగా ఉన్నాయో అడిగి తెలుసుకుంటారు. గ్రామ సర్పంచులు, కార్యదర్శులు ఆయా గ్రామాల్లో పారిశుధ్య పనులపై ప్రత్యేకదృష్టి పెట్టి ఆగ్రామాలను సుందరంగా తీర్చిదిద్దాలని సూచించారు. రోడ్లకు ఇరువైపులా ఉన్న పశువుల ఎరువు దిబ్బలు, చెత్త కుప్పలు ఉన్నట్లయితే వాటిని వెంటనే చెత్త నుండి సంపద తయారీ కేంద్రాలకు తరలించాలని తెలియజేశారు. ప్లాస్టిక్ కవర్లను, ప్లాస్టిక్ డబ్బాలను వేరువేరుగా డబ్బాలలో వేసి సాగ్రిగేషన్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఈ ఓ ఆర్‌డి ఆర్.జనార్ధన్, కెల్లంపల్లి మాజీసర్పంచ్ ఎం.శ్రీనివాసరావు, కార్యదర్శులు రాజరాజేశ్వరి, గురునాథం, వేణు, రబ్బాని, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయంపై రైతులకు అవగాహన

జరుగుమల్లి, మేజర్‌న్యూస్: రైతులను హార్టికల్చర్ పంటలు పండించేలా సిబ్బంది రైతులని ప్రోత్సహించాలని ఎంపీడీవో ఎంవి రమణమూర్తి పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో అగ్రికల్చర్ సిబ్బందికి హార్టికల్చర్ సిబ్బందికి ఎన్ఆర్జిఎల్ సిబ్బందికి ప్రకృతి వ్యవసాయ సిబ్బందికి ఖాళీగా ఉన్న భూమిలలో హార్టికల్చర్ పంటలు పండించేలా లబ్ధిదారుల రైతులను గుర్తించాలని అంశంపై రైతులకు అవగాహన కార్యక్రమం చేపట్టినట్టు మండల వ్యవసాయ శాఖ అధికారి ఐ.కాశీ విశ్వనాథ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా రైతులను ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తీర్ణ అధికారి శ్రీలేఖ, గ్రామ వ్యవసాయ నాయకులు ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## 77 ఏళ్ల కల నెరవేర్చిన గొట్టిపాటి లక్ష్మి

### డాక్టర్ లక్ష్మికు కృతజ్ఞతలు తెలిపిన నాంచారపురం గ్రామస్తులు




దర్శి, మేజర్‌న్యూస్: దర్శి టిడిపి ఇన్చార్జ్ డాక్టర్ లక్ష్మి చొరవతో కురిచేడు మండలం నాంచార పురం గ్రామస్తుల 77 ఏళ్ల కల నేటికీ నెరవేరింది. ఏళ్ల తరబడి ఆర్టీసీ బస్సు కోసం ఎదురుచూస్తున్న గ్రామస్తుల కలను డాక్టర్ లక్ష్మి, లలిత్ సాగర్‌లు నెరవేర్చారు. ఒంగోలు నుండి ఎర్రగొండపాలెం వరకు వయా నాంచార పురం మీదుగా ఆర్టీసీ బస్సు సర్వీసు ప్రారంభం కావడంలో డాక్టర్ లక్ష్మి కీలక భూమిక పోషించారు. ఆర్టీసీ అధికారులతో మాట్లాడి నాంచారపురం మీదగా బస్సును ఏర్పాటు చేయించారు. ఇప్పటివరకు గ్రామంలోకి ఆర్టీసీ బస్సు సర్వీసు లేకపోవడంతో ఎదురుచూస్తున్న గ్రామస్తులకు నేడు గ్రామంలోకి బస్సు రావడంతో సంతోషం వ్యక్తం చేస్తూ డాక్టర్ లక్ష్మి లలిత్ సాగర్‌లకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు గ్రామస్తులు తెలిపారు.

## రోశయ్య సేవలు అమరమైనవే

### ఆర్యవైశ్య సమాజానికి గర్వకారణమైన మహానేతకు ఘన నివాళులు

### వాసవి దేవస్థానంలో ఘనంగా జయంతి వేడుకలు



పామూరు, మేజర్‌న్యూస్: ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు ముఖ్యమంత్రిగా, తమిళనాడు గవర్నరుగా సేవలందించిన ఆర్యవైశ్య ప్రముఖుడు కొణిజేటి రోశయ్య జయంతిని పురస్కరించుకుని పట్టణంలోని వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం వద్ద శుక్రవారం ఘనంగా నివాళుల కార్యక్రమం నిర్వహించారు. ఆయన సేవలను స్మరించుకుంటూ పలువురు ఆర్యవైశ్య ప్రముఖులు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యక్షులు పందిటి హరీష్, ది బులియన్ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షుడు గోస్ట్ రామారావు,దేవాలయ చైర్మన్ కోట నరసింహారావు, పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ రోశయ్య రాజకీయాల్లో ఉన్నంతకాలం నిజాయితీకి, నిబద్ధతకు ప్రతీకగా నిలిచారన్నారు. పదవుల పట్ల వ్యామోహం కాకుండా ప్రజల పట్ల విధేయతను చూపారన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్యులు సాయి తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సీఎం కొణిజేటి రోశయ్య జయంతి వేడుకలు




కనిగిరి, మేజర్‌న్యూస్: పట్టణంలోని వాసవీ వృద్ధాశ్రమంలో మాజీ సీఎం స్వర్గీయ కొణిజేటి రోశయ్య జయంతి వేడుకలు వాసవీ సత్రముల జాతీయ అధ్యక్షులు దేవకీ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. రోశయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం వృద్దులకు బ్రెడ్లు, పండ్లు పంపిణీ చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా, తమిళనాడు గవర్నర్‌గా విశేష సేవలు అందించిన గొప్ప వ్యక్తి కొణిజేటి రోశయ్య అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య నాయకులు రాచపూటి వెంకటేశ్వర్లు, రమేష్, వెంకటేశ్వర్లు, ప్రదీప్, హజరత్ కృష్ణ, రంగబాబు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి ఆదేశాలతో ఎస్సీ కాలనీలో తీరిన నీటి కష్టాలు



మద్రిపూడి, మేజర్‌న్యూస్: స్థానిక ఎస్సీ కాలనీలో నీటి సమస్య తీవ్ర రూపం దాల్చడంతో అక్కడి ప్రజలు రాష్ట్రస్థాయిగా సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోల బాల వీరాంజనేయ స్వామి దృష్టికి తీసుకువెళ్లారు. అందుకు స్పందించిన ఆయన గ్రామపంచాయతీ నిధుల నుండి రెండు లక్షల రూపాయల ఖర్చు చేసి నీటి సమస్యను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. వెంటనే సర్పంచ్ కదిరి భాస్కర్ డి బోరు నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తి చేసి శుక్రవారం ప్రారంభించారు, దీంతో మంత్రి డోలకు ఎస్సీ కాలనీ ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.కార్యక్రమంలో టిడిపి గ్రామ పార్టీ నాయకులు కొండ్రు జాన్,గ్రామ పెద్దలు గురిజాల కాటయ్య,గురిజాల బాబురావు, గురిజాల జార్జి, గ్రామపంచాయతీ సిబ్బంది గురిజాల పెద్దయ్య, గండి పౌలు, గండి నోవాహు,మన్నేపల్లి నరసయ్య,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ సమావేశాల్లో మేయర్ గంగాడ సుజత



ఒంగోలు, మేజర్‌న్యూస్: ఈనెల 3,4 తేదీల్లో హర్యానాలోని, గురుగ్రామ్‌లో భారత పార్లమెంటు హర్యానా ప్రభుత్వ సహకారంతో దేశంలోని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల పట్టణ స్థానిక సంస్థల చైర్మన్‌లకు రాజ్యాంగం, ప్రజాస్వామ్యం, దేశ నిర్మాణంలో పట్టణ స్థానిక సంస్థల పాత్ర’ అంశంపై అవగాహన కల్పించడం కోసం రెండు రోజులు జాతీయ సమావేశాలు జరిగాయి. సమావేశాలకు లోక్సభ స్పీకర్ ఓం బిర్లా, హర్యానా స్పీకర్ హరి వేందర్ కళ్యాణ్ పాల్గొంటారు. ఏపీ నుంచి మున్సిపల్ కార్పొరేషన్ మేయర్లు, మున్సిపల్ చైర్మన్లు, డిప్యూటీ చైర్మన్లను నామినేట్ చేస్తూ ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ కార్యక్రమానికి ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత పాల్గొన్నారు.

## మాధవరం తాళ్లూరు గ్రామాలను సందర్శించిన డిపిఓ పద్మ



తాళ్లూరు, మేజర్‌న్యూస్: కమిషనర్, పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ వారి ఆదేశముల మేరకు జిల్లా పంచాయతీ అధికారి వారి సూచనల మేరకు మండలంలోని తాళ్లూరు, మాధవరం గ్రామ పంచాయతీలు ఒంగోలు డివిజనల్ పంచాయతీ అధికారి పద్మ సందర్శించారు. ఈ సందర్భంగా పంచాయతీ నందు క్లాప్ మిత్రల ద్వారా డోర్ టు డోర్ గార్బేజ్ కలెక్షన్ గురించి అవగాహన, గ్రామ సచివాలయం సందర్శన షెడ్ విజిట్, ఐ.వి.ఆర్.ఎస్ కాల్స్‌పై ఒంగోలు డివిజనల్ పంచాయతీ అధికారి పద్మ, పంచాయతీ కార్యదర్శిలకు ప్రజలతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శులు అల్లం వెంకటేశ్వర్లు, రమణారెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

## రంగా జీవితమే ప్రజా సేవా పాఠశాల

### ఘనంగా వంగవీటి రంగా జయంతి వేడుకలు

పామూరు, మేజర్‌న్యూస్: వంగవీటి రంగా సామాజిక న్యాయానికి ప్రాణం అర్పించిన నాయకుడు ఆయన పట్ల మన గౌరవం ఎప్పటికీ నిలిచిపోతుందని పట్టణ రెండవ ప్రాదేశిక ఎంపీటీసీ సభ్యుడు ఆకుపాటి వెంకటేష్ అన్నారు. పట్టణంలోని కందుకూరు రోడ్డులో వంగవీటి రంగా జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ రంగా ప్రజల కోసం పోరాటం చేశారని ఆయన జీవితం, నాయకత్వం, ప్రజా సేవలను మనం ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ తరం యువత రంగాను ఆదర్శంగా తీసుకుని న్యాయపరమైన దిశగా పయనించాలన్నారు. ఈ కార్యక్రమంలో నీరుకట్టు నాయబ్ రసూల్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళల ఆర్థిక స్వావలంబనకు సాంకేతిక సహకారం





రేపల్లె, మేజర్‌న్యూస్: మహిళల ఆర్థిక స్వావలంబనకు సాంకేతిక సహకారం అవసరమని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్ పేర్కొన్నారు. స్థానిక టిడిపి కార్యాలయంలో పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ రిసోర్స్ పర్సన్స్‌కు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మంత్రి అనగాని మాట్లాడుతూ పొదుపు సంఘాల ఏర్పాటు తోనే మహిళల ఆర్థిక సాధికారత సాధ్యమవుతుందన్నారు. మహిళలు ఆర్థికంగా బలపడాలంటే, అవసరమైన శిక్షణ తో పాటు, సాంకేతిక సహకారాన్ని అందజేయాల న్నారు. పొదుపు సంఘాలు ప్రభుత్వం అందజేస్తున్న లింకేజీ రుణా లను సద్వినియోగం చేసుకుంటే గ్రామీణ ప్రాంత మహి ళలు కూడా ఆర్థికంగా బలోపేతం కావచ్చు అని తెలిపారు. అనంతరం రిసోర్స్ పర్సన్లకు, బయోమెట్రిక్ డివైస్‌లు, ట్యాబ్‌లు, రాపిడో బైక్‌లు పంపిణీ చేశారు. ట్యాబ్‌లు, బైక్‌లు మెప్మా ఆర్పీల పనితీరును వేగవంతం చేస్తాయని అన్నారు. మున్సిపల్ కమిషనర్ సాంబశివరావు, ఆర్.ఐ యార్లగడ్డ ప్రసాద్, మెప్మా కమ్యూనిటీ మిషన్ మేనే జర్ సిహెచ్ అరుణకుమారి, మెప్మా ఆర్గనైజర్లు, ఆర్పీలు పాల్గొన్నారు.

## జాతీయ సమావేశాల్లో మున్సిపల్ చైర్మన్ పిచ్చయ్య



దర్శి, మేజర్‌న్యూస్: మున్సిపల్ చైర్మన్‌లకు నిర్వహించిన జాతీయ సమావేశాల్లో దర్శి మున్సిపల్ చైర్మన్ నారపు శెట్టి పిచ్చయ్య పాల్గొన్నారు. ఈ నెల 3, 4 తేదీల్లో హర్యానాలోని, గురుగ్రామ్‌లో భారత పార్లమెంటు హర్యానా ప్రభుత్వ సహకారంతో దేశంలోని రాష్ట్రాలు, కేంద్ర పాలిత



ప్రాంతాల పట్టణ స్థానిక సంస్థల చైర్మన్‌లకు రాజ్యాంగం, ప్రజాస్వామ్యం, దేశ నిర్మాణంలో పట్టణ స్థానిక సంస్థల పాత్ర అంశంపై అవగాహన కల్పించడం కోసం రెండు రోజులు జాతీయ సమావేశాలు జరిగాయి. ఈ సమావేశాలకు లోక్సభ స్పీకర్ ఓం బిర్లా, గౌరవ హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ, హర్యానా స్పీకర్ హరివేందర్ కళ్యాణ్ పాల్గొన్నారు. ఏపీ నుంచి మున్సిపల్ కార్పొరేషన్ మేయర్లు, మున్సిపల్ చైర్మన్లు, డిప్యూటీ చైర్మన్లను నామినేట్ చేస్తూ ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ కార్యక్రమానికి దర్శి మున్సిపాలిటీ చైర్మెన్ నారపుశెట్టి పిచ్చయ్య పాల్గొన్నారు.

## వైభవంగా ముగిసిన వారాహీ నవరాత్రుల వేడుకలు



కనిగిరి, మేజర్‌న్యూస్: పట్టణంలోని కేటీఆర్ టెక్నో స్కూల్ ప్రాంగణంలో గల శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవాలయంలో గత తొమ్మిది రోజులుగా జరుగుతున్న వారాహీ అమ్మవారి నవరాత్రుల వేడుకలు శుక్రవారం పూర్ణాహుతి కార్యక్రమంతో ముగిసాయి. శ్రీ చండీ యాగ సహిత వారాహీ నవరాత్రులు, పూర్ణాహుతి కార్యక్రమంలో వందలాది మంది భక్తులు పాల్గొన్నారు. వేదపండితులు రావినూతల రమేష్ శర్మ బ్రహ్మంత్వమున వైభవంగా నిర్వహించారు. కార్యక్రమంలో దేవస్థానం కమిటీ అధ్యక్షులు కుందురు తిరుపతి రెడ్డి, ఆర్యవైశ్య సత్రాల సముదాయం జాతీయ ఛైర్మన్ దేవకి వెంకటేశ్వర్లు, శ్రీ సద్గురు సాయి సేవాసమితి అధ్యక్షులు దేవకి సుబ్రహ్మణ్యం, దేవస్థానం కమిటీ కార్యదర్శి కొప్పరపు సత్యాలు, కోశాధికారి ఉప్పాల నరశింహరావు, వాగిచెర్ల వెంకటేశ్వర్లు, గొంట్ల మల్లికార్జున, సింగరాజు మాలకొండేశ్వరరావు, మారెళ్ళ ఉమాకాంత్, కంబాలదిన్నె శ్రీ నివాసులు, రఘురామిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## మహా మహిమాన్వితం సుందరకాండ పారాయణం



ఒంగోలు, మేజర్‌న్యూస్: వాల్మీకి మహర్షి రచించిన రామాయణంలోని ఏడు కాండలలో సుందరకాండకు ఆధ్యాత్మిక జగత్తులో విశేష స్థానం ఉందని ప్రముఖ ఆధ్యాత్మిక ఉపన్యాసకులు ములుకుట్ల సుబ్రహ్మణ్య శర్మ పేర్కొన్నారు. అభయాంజనేయ స్వామి వారి ఆగమన ఆరాధనోత్సవాలలో భాగంగా శుక్రవారం కుర్తాళం శ్రీ సిద్ధేశ్వరీ పీఠ పరిపాలిత శ్రీగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం ధర్మకర్తల మండలి ఆధ్వర్యంలో ఏర్పాటైన సుందరకాండ పారాయణ కార్యక్రమంలో సుబ్రహ్మణ్య శర్మ పాల్గొని సుందరకాండ విశిష్టత గురించి ప్రసంగించారు. శ్రీ గిరి దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్ పర్సన్ ఆలూరు ఝాన్సీ రాణి, ఆర్జిత సేవల ధర్మకర్త ఆలూరు సుశీలా దేవి, కార్య నిర్వహణ ధర్మకర్త సీ వి రామకృష్ణారావు, ధర్మకర్తలు ఆలూరు వెంకటేశ్వరరావు, ఆలూరు లక్ష్మీ కుమారి ఆధ్యాత్మిక ఉపన్యాసకులు ములుకుట్ల సుబ్రహ్మణ్య శర్మను ఘనంగా సత్కరించారు. శ్రీవారికి మేల్ చాట్ వస్త్రాలు ఒంగోలుకు చెందిన పేర్నమిట్ట వెంకట సాయి సుస్మిత్ శుక్రవారం శ్రీగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి మేల్ చాట్ వస్త్రాలను సమర్పించారు. శ్రీగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్‌పర్సన్ ఆలూరు ఝాన్సీ రాణి, ఆర్జిత సేవల ధర్మకర్త ఆలూరు సుశీలా దేవి, కార్య నిర్వహణ ధర్మకర్త సీవి రామకృష్ణారావు, సాయి సుస్మిత్‌తో పాటు కుటుంబ సభ్యులను అభినందించారు. శ్రీగిరి దేవస్థానం అర్చకులు వేద పండితులు వేద ఆశీర్వచనం అందజేశారు.



## అభివృద్ధికి సంక్షేమానికి బ్రాండ్ టిడిపినే: మాజీ ఎమ్మెల్యే పాపారావు

దర్శి, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో సంక్షేమానికి అభివృద్ధికి బ్రాండ్ టిడిపినేనని, రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేనప్పటికీ ఇచ్చిన హామీలను నెరవేర్చిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకే దక్కుతుందని దరిశి మాజీ ఎమ్మెల్యే నారపు శెట్టి పాపారావు అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, దర్శి టిడిపి ఇన్చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ ఆదేశాల మేరకు శుక్రవారం మండలంలోని బట్టువారిపల్లె గ్రామంలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంను



మాజీ శాసనసభ్యులు నారపుశెట్టి పాపారావు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలు ముస్లిం మైనార్టీలు అభివృద్ధి సంక్షేమకి పలు పథకాల ప్రవేశపెట్టి అందించడం జరిగిందని పాపారావు తెలిపారు. ఈ కార్యక్రమంలో దర్శి మార్కెట్ యాడ్ చైర్మన్ దారం నాగవేణి - సుబ్బారావు, దర్శి మండల టిడిపి అధ్య క్షులు మారెళ్ళ వెంకటేశ్వర్లు, దర్శి టౌన్ టిడిపి అధ్యక్షులు పుల్లలచెరువు చిన్న, క్లస్టర్లు నానబాల అంకయ్య, రూపీనేని రామారావు, నారపుశెట్టి మధు, బట్టువారిపల్లి గ్రామ టిడిపి నాయకులు పులిమి ఎల్లయ్య, గ్రామ టిడిపి నాయకులు, వెలుగొండ రెడ్డి, సంగ తిరుపతి రావు, సానే సుబ్బయ్య, జూపల్లి కోటేశ్వరరావు, బత్తుల శ్రీనాథ్, బాలకృష్ణ, వాసు, గోవిందరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాకే మణిహారం జలశక్తి ప్రాజెక్టు: గొట్టిపాటి లక్ష్మి

### డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్‌కు కృతజ్ఞతలు తెలిపిన డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ



దర్శి, మేజర్‌న్యూస్: జలశక్తి మిషన్ ప్రాజెక్ట్ జిల్లాకే మణిహారమని దీనితో ప్రజల తాగునీటి కష్టాల తీరని ఉన్నాయని దర్శి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సహకారంతో ముఖ్య మంత్రి నారా చంద్రబాబునాయుడు కృషితో ఉపముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ ప్రకాశానికి ప్రకాశాన్నిచ్చే మణిహారమైన జల శక్తి మిషన్ ప్రాజెక్టు తొలి విడత కార్యక్రమాన్ని మార్కాపురంలో ప్రారంభించడం ఒక శుభ పరిణామం డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ అన్నారు. జల శక్తి మిషన్ ద్వారా తాగునీటి కష్టాలకు శాశ్వత పరిష్కారం చూపించే ఈ ప్రాజెక్టు 1290 కోట్ల రూపాయలతో ఉప ముఖ్యమంత్రి వర్యులు పవన్ కళ్యాణ్ ప్రారంభించారు. ఆ ప్రాజెక్టులో మన దర్శి నియోజకవర్గాన్ని కూడా చేర్చడం, తద్వారా జల శక్తి మిషన్ ప్రాజెక్టులో గ్రామ గ్రామానికి తాగునీరు అందించే ముహర్తరమైన ఈ కార్యక్రమాన్ని చేపట్టడం కూటమి ప్రభుత్వంలో అభివృద్ధిలో ఒక మైలురాయిగా చెప్పవచ్చు. ఈ సందర్భంగా దర్శి ప్రజల తరఫున పవన్ కళ్యాణ్‌కి ప్రత్యేకంగా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నానన్నారు. 20 నెలల్లో ఈ ప్రాజెక్టు పూర్తయ్యే లక్ష్యంగా స్వయంగా పవన్ కళ్యాణ్ ఈ ప్రాజెక్టును పర్యవేక్షిస్తానని ప్రకటించడం ఎంతో గర్వంగా ఉందన్నారు. కేంద్రం ప్రభుత్వం ప్రధానమంత్రి నరేంద్ర మోడీతో జల వనరుల శాఖ మంత్రి సి ఆర్ పాటిల్తో మాట్లాడి జల మిషన్ ను తిరిగి పునర్ధరించి ప్రకాశం జిల్లాలో ఆ ప్రాజెక్టును తొలిసారి ప్రారంభించడం ప్రజలందరి తరఫున మరొక్కసారి పవన్ కళ్యాణ్‌కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాన్నారు. వ్యక్తిగతంగా కూడా పవన్ కళ్యాణ్ ని కలుసుకొని దర్శి ప్రాంతంలో గ్రామీణ శాఖ నుండి తాగునీరు, రోడ్లు వంటి మౌలిక సదుపాయాల కల్పనకు అవసరమైన సహకారాన్ని కోరతానని ఈ ప్రాజెక్టును దర్శికి వర్తింపజేసినందుకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తానని ఈ సందర్భంగా డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ వివరించారు.



## అల్లూరికి నివాళులర్పించిన ఎంపీడీవో

పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో అల్లూరి సీతారామరాజు జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి యం.పి.డి.ఓ ఎలీషా బాబు పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్ర మంలో, ఏపిఓ గణపతి, వెలుగు సి.సిలు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఇండోసోల్ వద్దు.. పొలాలే ముద్దు

### - కరేడు గ్రామ సభలో ప్రజల నినాదం

ఉలవపాడు, మేజర్‌న్యూస్: ఇండో సోల్ సోలార్ కంపెనీకి వ్యవసాయ భూములు ఇవ్వబో మని కరేడు గ్రామ ప్రజలు గ్రామ సభలో స్పష్టం చేశారు. కందుకూరు సబ్ కలెక్టర్ తిరుమణి శ్రీపూజ ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం ఉలవపాడు మండలంలోని కరే డులో గ్రామసభ జరిగింది. ఈ గ్రామ సభలో సుమారు 2 వేల మంది పైగా ప్రజలు పాల్గొన్నారు. కరేడు గ్రామ పంచాయతీలోని 22 పైగా నివాస ప్రాంత ప్రజలు గ్రామ సభ కు హాజరైనారు. 2 పంటలు పండే తమ వ్యవసాయ భూ ములను ఇండోసోల్ సోలార్ కంపెనీ కోసం భూసేకరణ చేయాలనుకోవడం అన్యాయమని ప్రజలు అన్నారు. గ్రామ సభలో పాల్గొన్న ప్రజలు పెద్ద ఎత్తున నినాదాలు చేయటంతోపాటు అధికారులకు వినతి పత్రాలు సమర్పించారు.



గత ఆదివారం జాతీయ రహదారిపై రాస్తారోకో జరిపిన రైతులపై పోలీసులు కేసు నమోదు చేయడం అక్రమమని ప్రజలు తెలిపారు. ఈ కేసులో రూపొందించిన ఎఫ్ఐఆర్‌లో ఎక్కడ రైతులు అనే పదమే లేకపోవడం ఏమిటని అధికారులను ప్రజలు ప్రశ్నించారు. అధికారుల తోపాటు శాసనమండలి సభ్యులు తూమాటి మాధవ రావు పాల్గొన్నారు. ఆయన కూడా భూసేకరణకు వ్యతిరేకించారు.